

కైపిరాల్క

ప్రతి వార్త సంచలనం



హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 270 బుధవారం 4 నవంబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

అమెరికాలో కీలకమైన మధ్యంతర ఎన్నికల పోలింగ్ ప్రారంభం

ప్రతినిధుల సభలోని 435, సెనెట్‌లోని 35 స్థానాలకు ఓటింగ్
అధ్యక్షుడు ట్రంప్ రెండేళ్ల పాలనకు ప్రజా తీర్పుగా భావిస్తున్న ఎన్నికలు
గెలిస్తే ట్రంప్ నిర్ణయాలను అడ్డుకుంటామంటున్న డెమోక్రాట్లు


2

మరో వాణిజ్య నౌక పై దాడి.. భారతీయుడి మృతి..

వెంటనే దాడులు ఆపాలన్న భారత్

ఒమన్ తీరంలో భారతీయ నౌక పై దాడి
14 మంది సిబ్బందిలో ఒకరి మృతి
13 మందిని రక్షించిన ఒమన్ కోస్ట్‌గార్డ్
మృతుడు గుజరాత్‌కు చెందిన గంధర్ అజీజ్


2

తుమ్మిడిహట్టి బ్యారేజ్ పై సీఎం రేవంత్ సమీక్ష..



తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సమావేశమైన సీఎం.. ప్రాజెక్టు పురోగతి, మహారాష్ట్రతో సమన్వయం, ముంపు సమస్యలు, పరిహారం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. - మిగతా2లో

కేసీఆర్ హయాంలో తెలంగాణ సొత్తును కొల్లగొట్టారు..



ధర్మఘంట: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో తొమ్మిదిన్నరేళ్లు తెలంగాణను ఏలి పేదోళ్ల కష్టాలను పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. - మిగతా2లో

ప్రతి ఓటును కాపాడేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో పోరాటం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.



సూర్యాపేట, నవంబర్ 3(బ్యూరో చీఫ్ వై వి)

దేశ ప్రజాస్వామ్య ప్రస్థానంలో ఇదొక కీలక ఘట్టం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. నీటిపారుదల, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన పౌరుడి ఓటు హక్కును పరిరక్షించేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వం లో సాగుతున్న ఉద్యమం దేశ ప్రజాస్వామ్య ప్రస్థానంలో ఒక కీలక ఘట్టమని అభివర్ణించారు. ఎన్నికల జవాబుదారీతనం, ప్రజాస్వామ్య సంస్థల పనితీరుపై విడుదల చేసిన ప్రకటనలో ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకోగలడనే విశ్వాసం, ప్రతి ఓటు నిష్పక్షపాతంగా లెక్కించబడుతుందనే నమ్మకమే ప్రజాస్వామ్యానికి అసలైన బలమని పేర్కొన్నారు. - మిగతా2లో

సైబర్ నేరాల నియంత్రణకు

జాతీయ స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ



సైబర్ నేరాల నియంత్రణకు జాతీయ స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తు న్నామని తెలంగాణ డీజేపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యా నించారు. సైబర్ నేరాలు జరగకముందే అడ్డు కోవాలని పేర్కొన్నారు. సైబర్ నేరాగాళ్లకు చెక్ పెట్టేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడిం చారు.మంగళవారం 14రాష్ట్రాల సైబర్ పోలీసు అధికారులతో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో డీజీపీ కీలక సమావేశం నిర్వహించారు. 2లో

అమిత్ షా పర్యటన పై మంత్రి అడ్లూరి విమర్శలు


2

తప్పులుంటే బయటపెట్టాలని కేంద్రానికి సవాల్
దమ్కీలకు భయపడబోమని వ్యాఖ్య
ఎస్ఐఆర్‌తో ఓట్ల తొలగింపునకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపణ
సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్



ఢిల్లీలో నిరసనల పై దాఖలైన పిటిషన్ల పై సుప్రీంకోర్టు విచారణ

నిరసన స్థలాన్ని నిరవధికంగా ఆక్రమించరాదని కీలక వ్యాఖ్య
రూ.12,000 కోట్ల వరకు నష్టపోయామని తెలిపిన వ్యాపార సంఘాలు
కేసులో నిరసన నిర్వాహకులను చేర్చాలని ధర్మాసనం ఆదేశం 2

తుమ్మిడిహట్టి బ్యారేజ్ పై సీఎం రేవంత్ సమీక్ష..

తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సంబంధిత శాఖల ఉన్నతాధికారుల తో సమావేశమైన సీఎం.. ప్రాజెక్టు పురోగతి, మహారాష్ట్రతో సమన్వయం, ముంపు సమస్యలు, పరిహారం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరపాలని సూచించారు. ప్రాజెక్టు కారణంగా మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములకు సంబంధించిన పూర్తి వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. గతంలో రెండు రాష్ట్రాల మధ్య కుదిరిన ఒప్పందాలు, ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని కీలక పత్రాలను ఆ రాష్ట్ర అధికారులకు అందజేయాలని రేవంత్ స్పష్టం చేశారు. అలాగే, ముంపునకు గురయ్యే భూములకు తగిన పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. పరిహారం చెల్లింపుల కోసం అవసరమైన నిధులను జాయింట్ అకౌంట్‌లో అందుబాటులో ఉంచుతామని రేవంత్ స్పష్టం చేశారు. ముంపునకు సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సర్వే నిర్వహించినా అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. సర్వే ప్రక్రియకు అవసరమైన సహకారం అందించాలని, మహారాష్ట్ర అధికారులకు ఎప్పటికప్పుడు పూర్తి సమాచారాన్ని అందించాలని అధికారులను ఆజ్ఞాపించారు. తుమ్మిడిహట్టి బ్యారేజ్ విషయంలో అంతర్రాష్ట్ర సమన్వయానికి ప్రాధాన్యత ఇస్తూ, మహారాష్ట్రతో చర్చలను నిరంతరం కొనసాగించాలని సీఎం సూచించారు. ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై స్పష్టతతో ముందుకెళ్లాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి తాజా ఆదేశాలతో తుమ్మిడిహట్టి బ్యారేజ్ ప్రాజెక్టుకు సంబంధించి మహారాష్ట్రతో చర్చలు, ముంపు భూముల సర్వే, పరిహారం చెల్లింపు అంశాలు మరోసారి ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

సైబర్ నేరాల నియంత్రణకు జాతీయ స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ

సైబర్ నేరాల నియంత్రణకు జాతీయ స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. సైబర్ నేరాలు జరగకముందే అడ్డుకోవాలని పేర్కొన్నారు. సైబర్ నేరాగాళ్లకు చెక్‌పెట్టేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. మంగళవారం 14 రాష్ట్రాల సైబర్ పోలీసు అధికారులతో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో డీజీపీ కీలక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌లో జరిగిన జాయింట్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ టీమ్ సమావేశంలో డీజీపీ పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. కేంద్ర హోంశాఖ సమన్వయంతో TGCSB అధికారులు ఈ సమావేశం నిర్వహించారు.

సైబర్ నేరం వ్యవస్థీకృత నేరంగా మారింది: డీజీపీ

14 రాష్ట్రాల నుంచి 45 మంది పోలీసు, దర్యాప్తు అధికారులు హాజరయ్యారు. ఈ భేటీలో ED, CBI, RBI, DoT సహా 11 కేంద్ర సంస్థల ప్రతినిధుల పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా సైబర్ నేరాల ఫిర్యాదులు 24 శాతం పెరిగినట్లు అధికారులు తెలిపారు. తెలంగాణలో మాత్రం సైబర్ నేరాల ఫిర్యాదులు 3 శాతం తగ్గాయని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు వివరించారు. ప్రధాని కార్యాలయం నిర్వహించిన గత రెండు సమీక్షల్లో తెలంగాణకు మొదటి స్థానం వచ్చిందని చెప్పుకొచ్చారు. సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ పనితీరును డీజీపీ సీవీ ఆనంద్ వివరించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలపై డీజీపీ కీలక వ్యాఖ్యలు చేశారు. సైబర్ నేరం ఇప్పుడు వ్యవస్థీకృత నేరంగా మారిందని తెలిపారు.

దేశవ్యాప్తంగా ఏకీకృత చర్యలు అవసరం..

నేరం జరిగిన తర్వాత డబ్బు రికవరీ చేయడం కాదని.. నేరం జరగకముందే అడ్డుకోవాలని డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు. నేరగాళ్లకు బాధితులు, ఫోన్ నంబర్లు, బ్యాంకు ఖాతాలు అందకుండా చేయాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణకు దేశవ్యాప్తంగా ఏకీకృత చర్యలు అవసరమని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ సమావేశంలో వచ్చిన సిఫార్సులను ఢిల్లీకి తీసుకెళ్లనున్నట్లు వెల్లడించారు. సైబర్ నేరాల నివారణ, అంతర్రాష్ట్ర ముఠాలను కట్టడి చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు.

ప్రతి ఓటును కాపాడేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో పోరాటం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ఎన్నికల జవాబుదారీతనం, ప్రజాస్వామ్య సంస్థల పనితీరుపై విడుదల చేసిన ప్రకటనలో ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకోగలడనే విశ్వాసం, ప్రతి ఓటు నిష్పక్షపాతంగా లెక్కించబడుతుందనే నమ్మకమే ప్రజాస్వామ్యానికి అసలైన బలమని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాల్లో తప్పులు, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత లోపించడం, ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో పక్షపాత ధోరణి ఉందనే ఆరోపణలపై పెరుగుతున్న ఆందోళనలకు ఎన్నికల సంఘం పారదర్శక విచారణతో పాటు విశ్వసనీయమైన సమాధానాలు ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఢిల్లీలో ఇండియా కూటమి చేపట్టిన సమీకరణను ప్రస్తావిస్తూ, ఎన్నికల జవాబుదారీతనం అనే కీలక అంశంపై ప్రతిపక్ష పార్టీలన్నింటినీ ఒకే వేదికపైకి తీసుకురావడంలో రాహుల్ గాంధీ ప్రధాన నాయకుడిగా నిలిచారని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అక్టోబర్ 12న ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలకు నిరసనగా, రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమికి చెందిన వేలాది మంది నాయకులు, కార్యకర్తలు సుప్రీంకోర్టు వైపు ర్యాలీగా వెళ్లారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ వాద్రా, అఖిలేష్ యాదవ్, తేజస్వి యాదవ్ తదితర ప్రముఖ ప్రతిపక్ష నాయకులు పాల్గొన్నారని తెలిపారు. ఈ అంశంపై తదనంతరం న్యాయపరమైన సవాలు ఎదురవడం, ఎన్నికల సంఘం మరియు సంబంధిత కమిషనర్ల నుంచి వివరణ కోరుతూ సుప్రీంకోర్టు స్పందించడం ఈ ఆందోళనల ప్రాధాన్యతను తెలియజేస్తోందని మంత్రి అన్నారు. అక్టోబర్ 31న ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ఇండియా కూటమి నిర్వహించిన ప్రతీకాత్మక ప్రజా అభిశంసన కార్యక్రమాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. మాజీ లోక్‌సభ స్పీకర్ మీరా కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే ఆరు ఆరోపణలతో కూడిన తీర్మానాన్ని ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. అయితే, ఈ కార్యక్రమం ఒక రాజకీయ నిరసన మాత్రమేనని, ఇది రాజ్యాంగపరమైన అధికారిక అభిశంసన ప్రక్రియ కాదని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అనంతరం రాంలీలా మైదాన్‌లో నిర్వహించిన ర్యాలీ, బహిరంగ సభ ద్వారా ఎన్నికల జవాబుదారీతనం అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న ప్రతిపక్షాల సంకల్పం స్పష్టమైందని అన్నారు. ఓటర్ల జాబితాలను ఎప్పటికప్పుడు నవీకరించడం అవసరమే అయినప్పటికీ, ఈ ప్రక్రియలో ఎలాంటి అర్హులైన ఓటరు అన్యాయంగా తమ ఓటు హక్కును కోల్పోకుండా తగిన రక్షణ చర్యలు ఉండాలని మంత్రి నొక్కిచెప్పారు. పారదర్శకత, సులభమైన అభ్యంతరాలు మరియు సవరణల విధానం, నిష్పక్షపాత అమలు ప్రజల్లో విశ్వాసాన్ని నిలబెట్టేందుకు అత్యవసరమని తెలిపారు. విభిన్న రాజకీయ చరిత్రలు, ప్రాంతీయ ప్రయోజనాలు, భిన్న ప్రాధాన్యతలు కలిగిన పార్టీల సమాహారమే ఇండియా కూటమి అని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఇలాంటి విభిన్న పార్టీలను ఒకే ప్రజాస్వామ్య లక్ష్యం కోసం ఏకతాటిపైకి తీసుకురావడానికి నాయకత్వం, పరస్పర విశ్వాసం, జాతీయ ప్రయోజనాలపై స్పష్టమైన అవగాహన అవసరమని అన్నారు. ఈ సమిష్టి పోరాటానికి రాహుల్ గాంధీ దిశానిర్దేశం చేయడమే కాకుండా, ప్రజల తరఫున బలమైన గొంతుకగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. ఇది మన ప్రజాస్వామ్య సంస్థలకు ఒక కీలక పరీక్ష. ఎన్నికల ప్రక్రియపై ప్రశ్నలు లేవనెత్తడం ప్రజాస్వామ్యంపై దాడి కాదు. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే ప్రయత్నంలో అది ఒక భాగం అని మంత్రి వ్యాఖ్యానించారు. ఢిల్లీలో జరిగిన భారీ ప్రజాసమీకరణ భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక మలుపుగా నిలిచే అవకాశం ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇంతకాలం సరైన గుర్తింపు పొందని ఆందోళనలు ఇప్పుడు సమిష్టిగా, బలంగా ప్రజల ముందుకు వస్తున్నాయని పేర్కొన్నారు. ఇండియా కూటమి చేపట్టిన ఈ ఉద్యమానికి ప్రధాన నాయకుడిగా రాహుల్ గాంధీ ఎదగడం ఆయన జాతీయ రాజకీయ ప్రాధాన్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో దేశ ప్రధానిగా ఆయన బాధ్యతలు చేపట్టే అవకాశం కూడా మరింత స్పష్టంగా కనిపిస్తోందని మంత్రి అభిప్రాయపడ్డారు. అయితే, దేశ రాజకీయ భవిష్యత్తును అంతిమంగా నిర్ణయించేది ప్రజలేనని ఆయన స్పష్టం చేశారు. ప్రతి అర్హుడైన పౌరుడి ఓటు హక్కును కాపాడాలని, రాజ్యాంగ విలువలను పరిరక్షించాలని, ప్రతి ప్రజాస్వామ్య సంస్థ ప్రజల విశ్వాసాన్ని, నమ్మకాన్ని నిరంతరం పొందేలా పనిచేయాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఢిల్లీలో నిరసనల పై దాఖలైన పిటిషన్ల పై సుప్రీంకోర్టు విచారణ

దేశ రాజధాని ఢిల్లీలో నిరసనల కారణంగా వ్యాపారులకు జరుగుతున్న నష్టాలపై దాఖలైన పిటిషన్ల పై సుప్రీంకోర్టు నేడు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంతో పాటు ఇతర ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మాల్యా బాగ్చి, జస్టిస్ జేవీ మోహనలతో కూడిన ధర్మాసనం ఈ విచారణ జరిపింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నియామకానికి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలపై ఢిల్లీ పోలీసులు తీసుకున్న చర్యలను సవాలు చేస్తూ పలు పిటిషన్లు దాఖలయ్యాయి. అదే సమయంలో పండుగ సీజన్‌లో నిరసనలపై ఆంక్షలు విధించాలని కోరుతూ కిరాణా కమిటీ దాఖలు చేసిన పిటిషన్‌ను కూడా కోర్టు పరిగణనలోకి తీసుకుంది. వ్యాపారుల తరఫున సీనియర్ అడ్వకేట్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. కన్నాట్ ప్లేస్ వంటి వాణిజ్య ప్రాంతాల్లో నిరసనల కారణంగా దుకాణాలు మూసివేయడంతో రూ. 10,000 నుంచి రూ. 12,000 కోట్ల వరకు నష్టం వాటిల్లవచ్చని 'ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ' అంచనా వేసిందని కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. నిరసన తెలిపే హక్కుకు, ప్రజా రాకపోకలు, వాణిజ్య కార్యకలాపాలకు మధ్య సమతుల్యత పాటించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. నిరసన స్థలాన్ని ఎవరూ నిరవధికంగా ఆక్రమించుకోలేరని పేర్కొంది. పూర్తిస్థాయి విచారణ కోసం, నిరసన కార్యక్రమాల నిర్వాహకులను కూడా ఈ కేసులో ప్రతివాదులుగా చేర్చాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

అమెరికాలో కీలకమైన మధ్యంతర ఎన్నికల పోలింగ్ ప్రారంభం

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (రిపబ్లికన్ పార్టీ) రెండేళ్ల పాలనకు ప్రజా తీర్పుగా భావిస్తున్న ఈ ఎన్నికల ప్రక్రియ మంగళవారం ఉదయం (అమెరికా కాలమానం ప్రకారం) మొదలైంది. న్యూయార్క్, న్యూజెర్సీ, వర్జీనియా, కనెక్టికట్ సహా పలు తూర్పు తీర రాష్ట్రాల్లో స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 6 గంటలకు పోలింగ్ మొదలవగా, ఓటు వేసేందుకు ప్రజలు ఉదయాన్నే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఈ ఎన్నికల్లో ప్రతినిధుల సభలోని మొత్తం 435 స్థానాలతో పాటు, సెనెట్‌లోని 100 స్థానాలకు గాను 35 సీట్లకు పోలింగ్ జరుగుతోంది. వీటితో పాటు 36 రాష్ట్రాల గవర్నర్ పదవులకు కూడా ఎన్నికలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా సుమారు 21 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రికార్డు స్థాయిలో ఇప్పటికే 5.9 కోట్ల మంది ముందస్తు ఓటింగ్ లేదా మెయిల్-ఇన్ బ్యాలెట్ల ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ఈ ఎన్నికలపై ప్రజల్లో ఉన్న ఆసక్తిని తెలియజేస్తోంది. అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తయిన నేపథ్యంలో, ఆయన పాలనకు ఈ ఎన్నికలను ఒక రెఫరెండంగా పరిగణిస్తున్నారు. ద్రవ్యోల్బణం, పెరుగుతున్న జీవన వ్యయం, సరిహద్దు భద్రత, అక్రమ వలసలు, వాణిజ్య సుంకాల వంటి అంశాలు ఓటర్లను ప్రధానంగా ప్రభావితం చేస్తున్నాయి. అత్యధిక సర్వేల ప్రకారం ఈ ఎన్నికల్లో డెమోక్రాట్లకే విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంచనాలు వెలువడుతున్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్‌లోని రెండు సభల్లో (ప్రతినిధుల సభ, సెనెట్) రిపబ్లికన్లకు స్వల్ప మెజార్టీ ఉంది. ఈ ఎన్నికల్లో డెమోక్రాట్లు కనీసం ఒక్క సభలోనైనా ఆధిపత్యం సాధిస్తే, అధ్యక్షుడు ట్రంప్ విధానపరమైన నిర్ణయాలకు, చట్టాల ఆమోదానికి అడ్డంకులు సృష్టించే అవకాశం లభిస్తుంది. అయితే, డెమోక్రాట్లు గెలిస్తే, వారు ప్రతిపాదించే ప్రతి బిల్లును తన వీటో అధికారంతో అడ్డుకుంటానని ట్రంప్ ఇప్పటికే స్పష్టం చేశారు.

కేసీఆర్ హయాంలో తెలంగాణ సొత్తును కొల్లగొట్టారు..

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో తొమ్మిదిన్నరేళ్లు తెలంగాణను ఏలి పేదోళ్ల కష్టాలను పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. వారి స్వార్థానికి, స్వలాభానికి రాష్ట్ర సొత్తును ఆ దొరలు కొల్లగొట్టి, ప్రజలను పేదవాళ్లుగా చేశారని ఆగ్రహించారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ తెల్దారుపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడారు.

మరిన్ని ఉద్యోగాలను కల్పిస్తాం..

పొర్లు దండాలు పెట్టుకుంటూ ప్రతిపక్షాల నేతలు తమ ప్రభుత్వం గురించి విమర్శలు చేస్తున్నారని మంత్రి పొంగులేటి దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో రైతులు వరి సాగు వేస్తే ఉరే అన్నారని.. తమ ప్రభుత్వం అన్నదాతలు పండించిన పంటకు బోనస్ ఇచ్చి ఆదుకుందని వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి పేదింటికి సంక్షేమ కార్యక్రమాలను అందజేస్తోందని వెల్లడించారు. తమ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందని అన్నారు. ఇప్పటికే 74 వేల ఉద్యోగాలు ఇచ్చామని.. మళ్లీ మరిన్ని ఉద్యోగాలను కల్పిస్తామని భరోసా కల్పించారు.

అన్ని గ్రామాల్లో భూసర్వే చేయాలి..

రాష్ట్రంలో 8 లక్షలకు పైగా ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన పేదలకు ఇచ్చామని మంత్రి పొంగులేటి తెలిపారు. 120 సంవత్సరాల క్రితం భూముల సర్వేలు జరిగాయని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి అంగుళం సర్వే చేసి భూములు ఉన్న వారికి పూర్తి భరోసా కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. పాలేరు నియోజక వర్గంలో అన్ని గ్రామాల్లో భూసర్వే చేయాలని కలెక్టర్‌ను ఆదేశించామని అన్నారు. మ్యాపులతో కూడిన సర్వేతో ఆధార్ ఎలా ఉందో.. భూదార్ కూడా అలానే ఉండేలా ప్రతి భూస్వామికి ఇచ్చి తీరుతామని స్పష్టం చేశారు. విద్య, వైద్యంపై తమ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

అమిత్ షా పర్యటన పై మంత్రి అడ్లూరి విమర్శలు

కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తప్పులు చేస్తే కేంద్ర హోంశాఖ చేతిలో ఉన్న అధికారాలతో వాటిని బయటపెట్టాలని సవాల్ విసిరారు. జనాలను పోగేసి దమ్కీలు ఇస్తే భయపడేవాళ్లు ఇక్కడ ఎవరూ లేరని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ పేరు చెబితే బీజేపీ ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. బడుగు, బలహీన వర్గాలు కాంగ్రెస్‌కు అండగా ఉన్నందునే వారి ఓట్లను తొలగించేందుకు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను బీజేపీ ఉపయోగించుకుంటోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానికి నిజాయతీ ఉంటే ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని అడ్లూరి డిమాండ్ చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని వివిధ పార్టీలు కోరుతున్నా కేంద్రం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. దీని వెనుక ఉన్న ఉద్దేశమేంటని నిలదీశారు. రాజ్యాంగం ద్వారా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రజలకు కల్పించిన ఓటు హక్కును హరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా వెనుక అదానీ, అంబానీ ఉన్నారని మంత్రి ఆరోపించారు. దేశ సంపదను ఆ ఇద్దరు పారిశ్రామికవేత్తల చేతుల్లో పెడుతున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు, ఎన్నికల ప్రక్రియ పై బీజేపీని లక్ష్యంగా చేసుకుని అడ్లూరి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

మరో వాణిజ్య నౌక పై దాడి.. భారతీయుడి మృతి.. వెంటనే దాడులు ఆపాలన్న భారత్

ఒమన్ తీరంలో భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకపై జరిగిన దాడిలో ఓ నావికుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. వాణిజ్య నౌకలు, వాటిలో పనిచేసే సామాన్య నావికులపై దాడులు వెంటనే ఆపాలని మరోసారి స్పష్టం చేసింది. అంతర్జాతీయ జలాల్లో నౌకల రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలని కోరింది. భారత జెండాతో ప్రయాణిస్తున్న 'ఎంఎస్‌వీ అల్ జుసుఫీ' అనే నౌక సోమవారం ఒమన్ తీరంలో లిమా ప్రాంతం సమీపంలో ప్రయాణిస్తుండగా దాడికి గురైంది. నౌకలో మొత్తం 14 మంది భారతీయులు ఉన్నారు. వారిలో 13 మందిని సురక్షితంగా రక్షించారు. మరో నావికుడు తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోయాడు. మృతుడిని గుజరాత్‌కు చెందిన గంధర్ నహీమ్ అజీజ్‌గా గుర్తించారు. నౌకను గుర్తుతెలియని వైమానిక వస్తువు ఢీకొట్టినట్లు కేంద్ర నౌకాయాన శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ వెల్లడించారు. అయితే దాడికి సంబంధించిన మరిన్ని వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఒమన్‌లోని భారత రాయబార కార్యాలయం అక్కడి అధికారులతో సమన్వయం చేసుకుంటోంది. ప్రాణాలతో బయటపడిన 13 మంది నావికులకు అవసరమైన సహాయం అందిస్తోంది. వారిని భారత్‌కు తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. మృతుడి భౌతికకాయాన్ని స్వదేశానికి తరలించే ప్రక్రియ కూడా కొనసాగుతోంది. ఒమన్ తీరంలో జరిగిన తాజా ఘటనతో అంతర్జాతీయ సముద్ర మార్గాల్లో నౌకల భద్రతపై ఆందోళనలు పెరిగాయి. ముఖ్యంగా హర్మూజ్ జలసంధి పరిసరాల్లో వాణిజ్య నౌకలపై దాడులు ఎక్కువవుతున్నాయి. ఫిబ్రవరి 28 నుంచి ఇప్పటివరకు 120కి పైగా వాణిజ్య నౌకలు దాడులకు గురైనట్లు అంతర్జాతీయ సముద్ర సంస్థ, యూకే మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ గణాంకాలను ఉటంకిస్తూ నివేదికలు వెల్లడించాయి. అక్టోబర్‌లోనే 29 నౌకలపై దాడులు జరిగినట్లు సమాచారం. వాణిజ్య నౌకలు, వాటిలో పనిచేసే నావికులపై దాడులు జరగడం తీవ్ర ఆందోళనకరమని భారత్ పేర్కొంది. అంతర్జాతీయ జలాల్లో నౌకల రాకపోకలు, వాణిజ్యానికి ఎలాంటి ఆటంకాలు కలగకూడదని స్పష్టం చేసింది. ఉద్రిక్తతలను తగ్గించేందుకు చర్చలు, దౌత్యపరమైన ప్రయత్నాలు జరగాలని కోరింది. సముద్ర మార్గాల్లో శాంతి, భద్రత పునరుద్ధరణకు అన్ని దేశాలు కృషి చేయాలని భారత్ తన వైఖరిని మరోసారి స్పష్టం చేసింది.

సంపాదకీయం

చైనా విజయం మనకు చెబుతున్నదేమిటి?



ఇరవయ్యో శతాబ్ది రెండు మహాయుద్ధాల మధ్యకాలంలో (1919--39) మూడు రకాల ప్రభుత్వ వ్యవస్థలు ప్రపంచ ఆధిపత్యం కోసం పోటీపడ్డాయి. జర్మనీలో హిట్లర్, ఇటలీలో ముస్సోలినీ ఫాసిస్ట్ సమాజాల్ని నిర్మించారు. స్వల్పకాలంలోనే నివ్వెరపరిచే ప్రగతిని సాధించారు. పూర్వ వైభవాన్ని సాధించిన జర్మనీలో ద్రవ్యోల్బణం పూర్తి నియంత్రణలోకి వచ్చింది. మౌలిక వసతులు భారీగా విస్తరించాయి. పనిచేయగల వారందరికీ ఉపాధి అవకాశాలు లభించాయి. సైనిక పాటవం తేరిపార చూడలేని స్థాయికి పెరిగింది. జాతీయతా భావం తిరిగి ప్రజలను ఉద్విగ్న పరచసాగింది. కమ్యూనిజానికి కేంద్రబిందువుగా నిలిచిన సోవియట్ యూనియన్... మౌలిక వసతులను పెద్దఎత్తున నిర్మించటం, సమష్టి సంపద సృష్టి కార్యక్రమాలు, సైనికీకరణ, క్షిపణి, వైజ్ఞానిక సామర్థ్యాలు, విద్య, ప్రజల నిత్యావసర వస్తువులను అందుబాటులోకి తేవటం వంటి మార్గాల్లో తన ఆధిపత్యాన్ని ప్రదర్శించే ప్రయత్నం చేసింది. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ ఉదార ప్రజాస్వామ్యాన్ని, ఆర్థిక పోటీ, వినియోగదారులకు ఎంపిక స్వేచ్ఛ, మార్కెట్ క్యాపిటలిజం మార్గాన్ని కొనసాగించాయి. ఆ క్షణాన ఫాసిజం అజేయమైన శక్తిగా ప్రపంచానికి కనిపించింది.ఫాసిజం చిత్తుగా ఓడిపోవటంతో రెండో ప్రపంచ యుద్ధం ముగిసింది. అమెరికా ప్రపంచ ఆర్థిక, సైనిక సూపర్ పవర్‌గా ఆవిర్భవించింది. బ్రిటన్ తన రవి అస్తమించని సామ్రాజ్యాన్ని, ప్రపంచ రాజకీయాల్లో పలుకుబడిని కోల్పోయింది. ఫాసిజంను ఓడించటంలో, నిలువరించటంలో వీరోచిత పోరాటం, అసాన త్యాగాలు చేసిన దేశంగా సోవియట్ యూనియన్ అమెరికా గుత్తాధిపత్యానికి ఏకైక సవాలుదారుగా నిలిచింది. మరోవంక, తన కమ్యూనిస్టు విప్లవాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి చేయాలన్న లక్ష్యంతో సోవియట్ యూనియన్ ప్రారంభించిన అంతర్జాతీయ కమ్యూనిజం కార్యక్రమాన్ని నిలువరించే ఏకైక శక్తిగా అమెరికా మోహరించింది. దీంతో ప్రచ్ఛన్న యుద్ధం మొదలైంది. దేశాల మధ్య పోరాటంగా కాకుండా.. మానవ ఆకాంక్షల్ని ఏ రాజకీయ వ్యవస్థ మెరుగ్గా నెరవేర్చగలుగుతుంది? సోవియట్ కమ్యూనిజమా, అమెరికా స్వేచ్ఛా మార్కెట్ క్యాపిటలిజమా? అనే వాదోపవాదాలు వివిధ దేశాలు, రంగాలకు విస్తరించాయి. 1959లో సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి కృశ్చేవ్, అమెరికా ఉపాధ్యక్షుడు నిక్సన్‌ల మధ్య జరిగిన సుప్రసిద్ధ వంటింటి సంవాదం (కిచెన్ డిబేట్) అంతా "ఏ వ్యవస్థ వల్ల అభివృద్ధి జరిగింది, ఏది నిలదొక్కుకుంటుంది?' అన్న విషయం చుట్టూ తిరిగింది.చివరికి, రాజుగారి గంగాళంలో పాలు పోసిన తరహాలో గుంపులో గోవిందం పనిసంస్కృతి, రాజ్యవ్యవస్థ గుత్తాధిపత్యం సోవియట్ ప్రజల జీవితాలను ఎలా దుర్భరం చేశాయో ప్రపంచానికి వెల్లడైంది. 1991 పరిణామాలతో పాశ్చాత్య దేశాలు ఈ సైద్ధాంతిక పోరాటంలో విజయం సాధించాయనే అభిప్రాయం ఏర్పడింది. తూర్పు జర్మన్ల పదఘట్టనలే ఓట్లుగా మారి బెర్లిన్ గోడ గత కాలపు చిహ్నంగా మిగిలిపోయింది. గోడకు పేర్చిన ఇటుకలు మ్యూజియం వస్తువులయ్యాయి. దేశం తర్వాత దేశం కమ్యూనిస్టు నియంతృత్వాలపై తిరుగుబాటు చేయటంతో ఇనుప తెర కాస్తా పేకమేడలా కూలిపోయింది. చివరికి, అనూహ్యరీతిలో సోవియట్ యూనియన్ తనను తాను రద్దు చేసుకుంది. ఒక్క తుపాకీ గుండు కూడా పేలకుండా డిసెంబర్ 26, 1991న ఆ చారిత్రక పతనం సంభవించింది. కమ్యూనిజం నామమాత్రమవటంతో పాశ్చాత్య ప్రభుత్వ నమూనా అజేయమన్న అభిప్రాయం కలిగింది. 1945 నుంచి 2010 వరకు చాలా ఏళ్లపాటు ఉదార ప్రజాస్వామ్యం, స్వేచ్ఛా మార్కెట్లు, పెట్టుబడిదారీ వ్యవస్థ చెట్టాపట్టాలుగా సాగాయి. సంపద సృష్టిలో ఈ సమీకరణ పైచేయి కూడా అనివార్యమన్నట్లు కొనసాగింది. ఆ విశ్వాసాన్నే ప్రచ్ఛన్న యుద్ధం తర్వాత సుప్రసిద్ధ రాజకీయ ఆర్థికవేత్త ఫ్రాన్సిస్ ఫుకుయామ చాలా నిశ్చితంగా వినిపించారు. అయితే, ఇప్పుడు 21వ శతాబ్దంలో చైనా మరో నమూనాను విజయవంతమైనదిగా నిరూపించింది. భౌతిక ప్రగతి, సాంకేతిక ఆవిష్కరణలు, సైనిక పాటవంలో అమెరికాను సైతం ఆత్మరక్షణలోకి నెట్టింది. మావో నమూనా వైఫల్యం తర్వాత డెంగ్ జియావో పింగ్ 1978లో నాలుగు గొప్ప ఆధునిక, సంస్కరణ ప్రక్రియల్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంతో, చైనా అద్భుత ప్రగతి 2001 నుంచి మొదలైంది.

నీటి తటాకాల లోతును పెంచాలి

తెహెల్కా న్యూస్ హైదరాబాద్ యం. విజయకుమార్

ప్రస్తుతం ప్రభుత్వం పదేపదే వల్లి స్తున్న పదం నీటిని పొదుపు చేయండి,వాడండి అనీ,అందుకు తగ్గట్టుగా ప్రభుత్వం,అధికారులు,పాలకులు రాజకీయ నాయకులు ఆచరణలో పెట్టడం లేదన్నది ప్రజలనుండి వస్తున్న ఆరోపణలు.తాము ఆచరించి ఇతరులకు చెప్తేనే అది ఆచనరణకు నోచుకునేలా ఉంటుంది. రైతులకు సంబంధించి ఎక్కువ నీరు అవసరం ఉన్న పంటలు వేయవద్దు అంటున్నారు సరే ,మరి నీటి నిల్వకు సర్కార్ చేస్తున్న ప్రయత్నాలు మాత్రం శూన్యం అనే విషయం అర్థమౌతుంది.రాష్ట్రం అంతటా చెరువులు,కుంటలు,చెక్ డామ్, నీటితటాకాలు ఎండి పోతున్న సందర్భం. ఈ సమయం లో నీరు నిల్వకు అన్ని చెరువులు,కుంటలు, డామ్ లు,చెక్ డామ్ లలో పేరుకు పోయిన పూడికను తీసి,ఇంకా లోతుగా చేయాల్సిన అవసరం ఉంది,వీటిని ఎంత లోతుగా చేయగలిగితే అంత నీటిని వర్షం పడ్డప్పుడు నిల్వ చేసుకునే చేసుకునే అవకాశం వస్తుంది.ఎప్పుడు వర్షం పడినా సదర్ నీటి నిల్వ కోసం ఏర్పాటు చేసుకున్న వన్నీ ఎక్కువ నీటిని కలిగి గోవిందా సదవకాశం ఉంటుంది.వర్షం నీరును వృథాగా పోనివ్వక, నిల్వ చేసుకుంటే,సాగు,తాగు నీరుకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం రాదు.500 ఏండ్లకిందనే మొదటి ప్రాధాన్యతతో గొలుసు కట్టు చెరువులు,వాటర్ డామ్‌లు, బావులను తవ్వించి వ్యవసాయానికి పెద్దపీట వేసిన కృష్ణదేవరాయలు రైతుల పాలిట దేవుడు,ఆనాడు ఆయన కట్టించి,కాలువల ద్వారా నీటిని రైతులకు అందించి వ్యవసాయం ను,రైతులను సుభిక్షం చేసిన దృశ్యం నేటికి మనం విజయనగరం జిల్లాల్లో చూడ వచ్చు. పాలకులు పలుకులకే పరిమితం గాకుండా ,క్షేత్ర స్థాయిలో ప్రజలకు,రైతులకు సాగు, తాగు నీటి ని సదా అందించే విధంగా జలాశయాల లోతులను పెంచి,నీటి నిల్వ సామర్థ్యాలను అధికం చేయడం చేస్తే ఒక కాలం వర్షాలు రాకున్నా,వ్యవసాయం సాగే లా చేయవచ్చు. దేశానికి అన్నం పెట్టే రైతన్న నీటి కోసం అల్లాడితే ,ఆహార కొరత ఏర్పడి ఆకలి చావులు తధ్యం.అందుకు కారకులు పాలకులే ఔతారు. పట్టణాల్లో మొత్తం విధులు,రోడ్లు కాంక్రీట్ తో కప్పేసి భూమిలో నీరు ను ఇంకని పరిస్థితి తెచ్చి పెట్టారు. రోడ్లు వేయడం, రవాణా సౌకర్యాలు కల్పించడంతో కల్పించడం మంచిదే కానీ, రోడ్ కిరువైపుల మట్టి ఉండేలా చూడాలి.తద్వారా వర్షం నీరు కొంత భూమి లో ఇంకి భూగర్భ జలాలు పెరిగి,బావుల్లో,బోర్లలో నీరు పెరిగే అవకాశం ఎక్కువ అవుతుంది. చేయాల్సిన సమయంలో సరైన రీతిలో నీటిని ఒడిసి పటుకుంటేనే కరువు కాలం లో నిల్వ ఉన్న వాటితో నిర్భయంగా బతికేయవచ్చు. పాలకులు,ప్రభుత్వాలు ప్రజల నుంచి ఏటేటా పన్నులు పెంచడం తో సర్కార్ ను నడపడం కాదూ,వ్యవసాయం కోసం ,రైతుల కోసం, వాటి అవసరాల కి బడ్జెట్ లో మొదటి పీట



వేసి ,అన్ని వేళల్లో నీటిని అందించే విధంగా జలాశయాల లోతులను పెంచి, నీటిని అందించే ప్రణాళికకు శ్రీకారం చుట్టడం సదా క్షేమకరం.ప్రకృతి ఎప్పుడు ఏ పంజా వేసినా,తట్టుకుని క్షేమంగా ఉండేలా కార్యాచరణ ఉంటేనే జనం,ఆ జనంతో నేత ఘ నం సౌకర్యంగా ఉండే అవకాశం మెండు.మరి ఆ దిశలో సంబంధిత అధికారులు పాలకులు బాధ్యులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ప్రజలు,రైతులు కోరుకుంటున్నారు.

మునిసిపల్ కౌన్సిలర్ ను పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు

తెహెల్కా న్యూస్

కోరుట్ల పట్టణ మున్సిపల్ 20వ వార్డు కౌన్సిలర్ చిట్యాల లక్ష్మీనారాయణ ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడికృష్ణారావు లక్ష్మీనారాయణ స్వగృహంలో పరామర్శించారు త్వరగా కోలుకో వాలని ఆకాంక్షించారు అనంతరం 21వ వార్డుకు చెందిన బాలుడు కుక్కకాటుతో ప్రభుత్వా సుపత్రిలో చేరగా ఆసుపత్రిని సందర్శించి బాలుని కుటుంబాన్ని పరామర్శించారు మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందిని కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ కౌన్సిలర్లు రిజ్వాన్ మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు మరిపెల్లి జనార్ధన్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి



తదితరులు ఉన్నారు.

విదేశీ యుద్ధ ప్రాంతాల్లో చిక్కుకుంటున్న భారతీయ యువతపై షేక్ చాంద్ పాషా తీవ్ర ఆందోళన

-ప్రపంచ శాంతి సంస్థ అంబాసిడర్ సుధీర్ తారేను కలిసిన చాంద్ పాషా -- అంతర్జాతీయ స్థాయిలో జోక్యం చేసుకోవాలని, విదేశీ ఉద్యోగాల పేరుతో జరుగుతున్న మోసాలపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

పుణే, నవంబర్ 3, తెహెల్కా న్యూస్ :

తెలంగాణ ఎన్ఆర్ఐ టీపీసీసీ కన్వీనర్ డాక్టర్ షేక్ చాంద్ పాషా, ప్రపంచ శాంతి సంస్థ (World Peace Organization) అంబాసిడర్ శ్రీ సుధీర్ తారే గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి నవంబర్ 1న ఆయన నివాసానికి వెళ్లారు. సుధీర్ తారే గారి జన్మదినం అక్టోబర్ 28న జరిగింది. ఈ సందర్భంగా షేక్ చాంద్ పాషా మరియు సయ్యదా సమీనా పర్వీన్ కలిసి ఆయనకు జన్మదిన జ్ఞాపికగా ఫోటో ఫ్రేమ్‌ను బహూకరించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. జన్మదిన శుభాకాంక్షలతో పాటు, ఈ సమావేశంలో ఒక తీవ్రమైన జాతీయ సమస్యపై చర్చ జరిగింది. విదేశాల్లో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగ భారతీయ యువతను మోసపూరి తంగా ఆకర్షించి, కొందరిని విదేశీ యుద్ధ ప్రాంతాల్లోకి నెట్టివేస్తున్నారనే ఆరోపణ లపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. నకిలీ ఉద్యో గాల పేరుతో విదేశాలకు ఆకర్షితులవుతున్న భారతీ య యువత నిరుద్యోగ భారతీయ యువతను సెక్యూ రిటీ గార్డులు తదితర ఉద్యోగాల పేరుతో విదేశాలకు ఆకర్షిస్తున్నారని డాక్టర్ చాంద్ పాషా ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, కొంతమంది యువకుల నుంచి ఉద్యోగాల పేరుతో రూ. 2 లక్షల నుంచి రూ. 3 లక్షల వరకు వసూలు చేసి, సరైన ఉద్యోగం కల్పిస్తామని నమ్మబలికి విజిట్ వీసాలపై విదేశాలకు పంపుతున్నట్లు ఆరోపించారు. విదేశాలకు చేరుకున్న తర్వాత కొంతమంది యువ కులను కంపెనీ క్యాంపులకు తీసుకెళ్లి, అక్కడ ఏకే-47 రైఫిళ్లకు సంబంధించిన శిక్షణతో సహా సైనిక శిక్షణ ఇస్తున్నారని, అనంతరం యుద్ధాలు జరుగు తున్న ప్రాంతాల్లో విధులకు పంపిస్తున్నారని ఆయన ఆరోపించారు. తమ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలని, మంచి భవిష్యత్తును నిర్మించు కోవాలని కలలతో విదేశాలకు వెళ్లే యువత, చివరకు స్వదేశానికి దూరంగా ప్రమాదకర పరిస్థితుల్లో చిక్కుకుని సరైన రక్షణ లేకుండా ఇబ్బందులు పడుతున్నారని చాంద్ పాషా హెచ్చరించారు. 2012లోనే ఈ సమస్యపై పోరాటం ప్రారంభించిన చాంద్ పాషా ఈ చర్చ సందర్భంగా చాంద్ పాషా 2012లోనే ఈ సమస్యను తన దృష్టికి తీసుకువచ్చి, సంబంధిత భారత రాయబార కార్యాలయం, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (NIA)తో పాటు ఇతర ప్రభుత్వ విభాగాలకు ఫిర్యాదులు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఆధారాలను సమర్పించడంతో పాటు, అప్పటి భారత రాష్ట్రపతికి కూడా ఈ సమస్యను వివరించినట్లు ఆయన తెలిపారు. తన ఫిర్యాదుల అనంతరం సంబంధిత అధికారులు పరిశీలన, విచారణ చేపట్టారని, వారి సహకారంతో సుమారు 10,000 మంది భారతీయులను తిరిగి స్వదేశానికి తీసుకురావడం జరిగిందని చాంద్ పాషా పేర్కొన్నారు. అయితే, ఈ పరిణామాల్లో పలువురు భారతీయులు ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అప్పటితో పోలిస్తే ప్రస్తుతం ఈ సమస్య మరింత తీవ్రమైందని, దీనిపై తక్షణ చర్యలు అవసరమని హెచ్చరించారు. తెలంగాణలోని జగిత్యాల యువకుడి మరణంతో మరింత ఆందోళన ఇటీవల తెలంగాణలోని జగిత్యాల--కోరుట్ల ప్రాంతానికి చెందిన ఒక యువకుడు విదేశీ ఉద్యోగాల పేరుతో జరుగుతున్న ఈ తరహా సమస్యకు సంబంధించిన పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోయినట్లు చాంద్ పాషా ప్రస్తావించారు. ఇలాంటి ఘటనలు ప్రభుత్వాలు, కుటుంబాలు అప్రమత్తం కావడానికి హెచ్చరికలుగా నిలవాలని ఆయన అన్నారు. నిరుద్యోగ యువత ఆర్థిక ఇబ్బందులను, విదేశాల్లో ఉద్యోగం సంపాదించాలనే ఆశలను ఆసరాగా చేసుకుని మోసాలకు పాల్పడే రిక్రూట్‌మెంట్ నెట్‌వర్క్‌ల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. ప్రపంచ శాంతి సంస్థకు, అంతర్జాతీయ వేదికలకు విజ్ఞప్తి ఈ తీవ్రమైన సమస్యను అంతర్జాతీయ వేదికలపై ప్రస్తావించి, సంబంధిత ప్రభుత్వాలు మరియు అంతర్జాతీయ సంస్థల దృష్టికి తీసుకెళ్లాలని డాక్టర్ షేక్ చాంద్ పాషా సుధీర్ తారే గారికి, ప్రపంచ శాంతి సంస్థకు విజ్ఞప్తి చేశారు.

-ఈ సమస్యను అరికట్టేందుకు సంబంధిత అధికారులు కింది చర్యలు చేపట్టాలని ఆయన కోరారు:

- విమానాశ్రయాల్లో కఠిన తనిఖీలు: అనుమానాస్పద విదేశీ ఉద్యోగ ఆఫర్లు, ప్రయాణ ఏర్పాట్లు, రిక్రూట్‌మెంట్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి.
- రిక్రూట్‌మెంట్ ముఠాలపై విచారణ: ఉద్యోగాల పేరుతో భారీ మొత్తాలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏజెంట్లు, సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- ఉద్యోగ వీసాల ధృవీకరణ: ఉద్యోగ నిమిత్తం విదేశాలకు వెళ్లేవారికి నిజమైన ఉద్యోగ ఆఫర్లు, సరైన పత్రాలు ఉన్నాయో లేదో నిర్ధారించాలి.
- విదేశాల్లో చిక్కుకున్న భారతీయులకు రక్షణ: ప్రమాదకర పరిస్థితుల్లో చిక్కుకున్న భారతీయులకు తక్షణ సహాయం, న్యాయపరమైన మద్దతు, సురక్షితంగా స్వదేశానికి తీసుకురావడానికి చర్యలు చేపట్టాలి.



- అంతర్జాతీయ సమన్వయం: భారత ప్రభుత్వ అధికారులు, విదేశీ ప్రభుత్వాలు, రాయబార కార్యాలయాలు, అంతర్జాతీయ సంస్థలు సమన్వయంతో పనిచేసి యువత దోపిడీకి గురికాకుండా చర్యలు తీసుకో వాలి.

"భారతీయ యువతను రక్షించడం జాతీయ ప్రాధాన్యత కావాలి"

ఈ సమస్య కేవలం కొన్ని వ్యక్తులకు సంబంధించినది మాత్రమే కాదని, ఇది భారతీయ పౌరుల భద్రత, గౌరవం, భవిష్యత్తుకు సంబంధించిన తీవ్రమైన జాతీయ సమస్య అని చాంద్ పాషా స్పష్టం చేశారు. మరిన్ని కుటుంబాలు తమ ఆత్మీయులను కోల్పోకముందే అందరూ కలిసికట్టుగా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విదేశాల్లో ఉద్యోగాల కోసం ప్రయత్నించే యువత, వారి తల్లిదండ్రులు డబ్బులు చెల్లించే ముందు లేదా విదేశాలకు ప్రయాణించే ముందు ఉద్యోగ ఆఫర్లు, రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలు, ఉద్యోగ ఒప్పందాలు, వీసా వివరాలను పూర్తిగా పరిశీలించాలని సూచించారు.

-డాక్టర్ షేక్ చాంద్ పాషా మాట్లాడుతూ:

"భారతీయ యువత తమ కుటుంబాలను పోషించుకోవాలని, మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని ఎన్నో ఆశలతో విదేశాలకు వెళ్తున్నారు. అలాంటి యువత తప్పుడు ఉద్యోగ హామీలతో మోసపోవడం లేదా ప్రమాదకరమైన యుద్ధ పరిస్థితుల్లోకి నెట్టివేయబడటం ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకూడదు. ఇది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తక్షణ దృష్టి సారించాల్సిన తీవ్రమైన సమస్య. సంబంధిత అధికారులు, అంతర్జాతీయ శాంతి సంస్థలు వెంటనే జోక్యం చేసుకుని, కఠిన తనిఖీలు చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను." విదేశాల్లో ఉన్న భారతీయ పౌరుల భద్రతను కాపాడటం, విదేశీ ఉద్యోగాల పేరుతో జరుగుతున్న మోసాలను అరికట్టడం, ఉపాధి కోసం విదేశాలకు వెళ్లే యువత సురక్షితంగా, చట్టబద్ధంగా తమ లక్ష్యాలను సాధించేలా చూడటం అత్యంత ముఖ్యమని ఈ సమావేశంలో ప్రాధాన్యతగా చర్చించారు. డాక్టర్ షేక్ చాంద్ పాషా ఎన్ఆర్ఐ టీపీసీసీ కన్వీనర్, తెలంగాణ సంప్రదింపు: 91 9949321330

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

-నవంబర్ 6తో ముగియనున్న గడువు..
పొడిగించాలని డిమాండ్
-హైదరాబాద్‌కే పరిమితమవుతున్న ఎమ్మెల్సీలు..
క్షేత్రస్థాయి సమస్యలపై నోరు విప్పేగొంతుక కావాలి
-ముదిరాజ్ కోఆర్డినేషన్ సంఘం మహబూబ్‌నగర్
జిల్లా నాయకుల విలేకరుల సమావేశం





మహబూబ్‌నగర్ తెహెల్కా న్యూస్

మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి అర్హులైన ప్రతి పట్టభద్రుడు విధిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఇది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ముదిరాజ్ కోఆర్డినేషన్ సంఘం మహ బూబ్ నగర్ జిల్లా నాయకులు స్పష్టం చేశారు. స్థానికంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంఘం ప్రముఖ నాయకుడు మెట్టుకాడి శ్రీనివాసులు ముదిరాజ్ మాట్లాడుతూ పట్టభద్రుల ఓటరు నమోదు ప్రాధాన్యతను విస్తృతంగా వివరించారు. సమర్థులైన ప్రతినిధులను ఎన్నుకుందాం గతంలో ఎన్నికైన ఎమ్మెల్సీలు అత్యధికులు రాజధాని హైదరాబాద్‌కే పరిమితమవుతున్నారని, క్షేత్రస్థాయిలో పట్టభద్రులు, ఉద్యోగులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆశించిన స్థాయిలో స్పందించడం లేదని శ్రీనివాసులు ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టభద్రుల సమస్యలపై నిరంతరం అధ్యయనం చేస్తూ, నిత్యం ప్రజల మధ్య ఉంటూ శాసనమండలిలో బలమైన గొంతుక వినిపించే ప్రతినిధులు నేడు అత్యవసరమన్నారు. సామాజిక బాధ్యత, ప్రజాసేవ పట్ల నిబద్ధత ఉన్న వ్యక్తులను ఎన్నుకోవాలంటే ముందుగా అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావలసిందేనని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఓటరు నమోదు గడువు నవంబర్ 6తో ముగియనుండగా, గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా చాలామంది నమోదు చేసుకోలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ తక్షణమే స్పందించి నమోదు గడువును మరికొంత కాలం పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. అణగారిన వర్గాల గొంతుక మండలిలో వినపడాలి సమావేశంలో పాల్గొన్న సంఘం నాయకులు ఆది కృష్ణమోహన్ ముదిరాజ్, చి. రాజయ్య, పిట్టల మురళి, ఎం. జగన్, జంగం రవి, ఎం. రమేష్, హరిప్రసాద్, మెట్టుకాడి ప్రభాకర్ తదితరులు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సమస్యలు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు మండలిలో పోరాడే నాయకత్వం రావాలన్నారు. న్యాయవాదులు, వైద్యులు, ఇంజినీర్లు, ఉపాధ్యాయుల సమస్యలతో పాటు బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, సబ్బండ వర్గాల ప్రజల సమస్యలను చట్టసభల్లో లేవనెత్తాల్సిన అవసరం ఉందన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 171 ప్రకారం పట్టభద్రులకు శాసన మండలిలో దక్కిన ఈ ప్రత్యేక ప్రాతినిధ్య హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా నవంబర్ 6 లోగా Form-18 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని, గ్రామీణ ప్రాంత పట్టభద్రులకు ఈ విషయమై అవగాహన కల్పించాలని ముదిరాజ్ కోఆర్డినేషన్ సంఘం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో అది. కృష్ణమోహన్ ch.రాజయ్య మంత్రి శ్రీనివాస్ పిట్టల మురళి mettukaadi ప్రభాకర్ హరిప్రసాద్ జంగం రవి జనార్దన్ ఏం రమేష్ జగన్ ముదిరాజ్ సత్యనారాయణ రాజశేఖర్, కృష్ణమూర్తి, నరేష్ కిషోర్ బాలకిస్టయ్య తదితరులు పాల్గొన్నారు.

తుఫాను హెచ్చరిక నేపథ్యంలో రహదారి భద్రతా జాగ్రత్తలు పాటించాలి -- ఎంవీఐ జిలానీ షేక్

కోదాడ, నవంబర్3 తెహెల్కా న్యూస్)

తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు, ఈదురుగాలులు, రహదారులపై నీరు నిలిచే అవకాశం ఉన్న నేపథ్యంలో కోదాడ మరియు హుజూర్‌నగర్ ప్రాంతాల ప్రజలు, వాహన యజమానులు, డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని కోదాడ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (MVI) జిలానీ షేక్ సూచించారు. ఈ సందర్భంగా కోదాడ, హుజూర్‌నగర్ ప్రాంతాలకు చెందిన అన్ని లారీ అసోసియేషన్లు, రవాణా సంస్థలు, మోటార్ క్యాబ్ యూనియన్లు, ఆటో యూనియన్లు మరియు పాఠశాల బస్సుల యజమానులు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రవాణా రంగానికి వాహనదారులకు ముఖ్య సూచనలు:

-లారీ అసోసియేషన్లు, ట్రాన్స్‌పోర్టర్లు:

- భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే సమయంలో అత్యవసరం కాని ప్రయాణాలను వాయిదా వేయాలి.
- ప్రయాణానికి ముందు రహదారి పరిస్థితులను పరిశీలించాలి.
- వాహనాల్లో సరుకును సురక్షితంగా అమర్చాలి.
- నీటితో నిండిన లేదా ప్రమాదకరమైన రహదారులపై వాహనాలను నడపకూడదు.

-మోటార్ క్యాబ్ ఆటో యూనియన్లు:

- వాహనాలను తక్కువ వేగంతో, జాగ్రత్తగా నడపాలి.
- ఇతర వాహనాలకు తగినంత దూరం పాటించాలి.
- దృశ్యమానత తగ్గినప్పుడు హెడ్‌లైట్లు ఉపయోగించాలి.
- ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి.

-పాఠశాల బస్సుల యజమానులు:

- విద్యార్థుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి.
- బస్సుల బ్రేకులు, టైర్లు, వైపర్లు, లైట్లు తదితరాలను



తనిఖీ చేయాలి.

- వరద నీరు ప్రవహిస్తున్న లేదా ప్రమాదకరంగా ఉన్న రహదారులపై పాఠశాల బస్సులను నడపకూడదు.
- పాఠశాలల మూసివేత లేదా రవాణాకు సంబంధించి జిల్లా యంత్రాంగం జారీ చేసే అధికారిక సూచనలను పాటించాలనీ కోరారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అర్బన్ బీజేపీ లేబర్ సెల్ కో-కన్వీనర్‌గా మద్దుల చంద్రప్రకాష్ రెడ్డి నియామకం

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ నవంబర్ 3



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (అర్బన్) కార్మిక విభాగం (లేబర్ సెల్) కన్వీనర్ కర్నాటి యోగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర కార్మిక విభాగం (లేబర్ సెల్) కన్వీనర్ అందే శ్రీనివాస్ సమక్షంలో, ప్రశాంత్ నగర్ డివిజన్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు మద్దుల చంద్రప్రకాష్ రెడ్డి జిల్లా (అర్బన్) లేబర్ సెల్ కో-కన్వీనర్‌గా నియమితులైన సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు చంద్రప్రకాష్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సత్కరించి, నూతన బాధ్యతలు చేపట్టినందుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ, పార్టీ కోసం నిబద్ధతతో, క్రమశిక్షణతో నిరంతరం కష్టపడుతూ ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్త సేవలను పార్టీ ఎప్పటికప్పుడు గుర్తిస్తు ందని, వారి శ్రమకు తగిన సమయంలో తగిన బాధ్య తలు, అవకాశాలు కల్పిస్తుందని పేర్కొన్నారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, పార్టీ బలోపే తానికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.

కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేక చొరవ -- తాగునీటి బోర్ల మంజూరుకు, 22-A జాబితా నుంచి కాలనీల తొలగింపునకు కలెక్టర్ సానుకూల హామీ

కుత్బుల్లాపూర్ : నవంబర్ 03 : తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ చింతల్‌లోని రిడ్జ్ టవర్స్ వాసులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే స్పందించారు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులను వెంటబెట్టుకొని జిల్లా కలెక్టర్ మనో చౌదరి కలిసి సమస్యను వివరించారు. కాలనీలో నూతన బోర్లు మంజూరు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ నూతన బోర్ల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుం టామని తెలిపారు అదేవిధంగా రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని విజయనగర్, మారుతి నగర్ కాలనీలకు చెందిన సుమారు 400 కుటుంబాలు ఎదుర్కొంటున్న 22-A నిషేధిత జాబితా సమస్యను కూడా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ జాబితాలో చేర్చడం వల్ల ఇళ్ల రిజిస్ట్రేషన్లు, ప్లాట్ల క్రయవిక్రయాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించి, సంబంధిత భూము లను 22-A జాబితా నుంచి తొలగించాలని విజ్ఞప్తి చేశారు ఈ సమస్యపై కలెక్టర్ స్పందిస్తూ, పూర్తి వివరాలను పరిశీలించి రెవెన్యూ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడమే



తన లక్ష్యమని కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు ప్రజలకు మౌలిక సదుపా యాలు, ఆస్తుల రిజిస్ట్రేషన్ సమస్యల నుంచి విముక్తి కల్పించే వరకు తన వంతు కృషి కొనసాగిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మిదేవేందర్, బుచ్చిరెడ్డి, మోతే శ్రీనివాస్ యాదవ్, కూన రాఘవేంద్ర గౌడ్, రిడ్జ్ టవర్స్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు జనార్దన్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, సురేష్, పవన్, చక్రి, రమేష్ బాబు, రంగా రెడ్డి నగర్ డివిజన్ కి చెందిన షకీర్, ప్రభాకర్ రెడ్డి,మల్లం శీను, తదితరులు పాల్గొన్నారు..

540 ఓట్ల మెజార్టీతో వాసిరెడ్డి పద్మ కుమార్తె మేఘన ఘన విజయం



PART - II

[See Rule 59(1)]
Declaration to be made by the Election Officer

I do hereby declare that -

Name : KANIKARLA MEGHANA Party Affiliation : JANA SENA
Address : DOOR NO: 5-28, SEET HARAMPURAM, JAGGAYYAPETA - 521175 - A.P
has been duly elected as Ward Member of 31st Ward of Jaggaiahpet Municipality.

Place : Jaggaiahpet
Date : .10.2026.

Signature of Election Officer



జగ్గయ్యపేట, నవంబర్ 3, 2026:

జగ్గయ్యపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థిగా 31వ వార్డు నుంచి పోటీ చేసిన వాసిరెడ్డి పద్మ కుమార్తె మేఘన విజయం సాధించారు. మంగళవారం నిర్వహించిన ఓట్ల లెక్కింపులో మేఘన తన సమీప ప్రత్యర్థిపై 540 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. దీంతో జనసేన శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణలో వానల బీభత్సం రెండు జిల్లాలకు రెడ్ అలర్ట్



నవంబర్ 3తెహెల్కా న్యూస్

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం బలపడి తుఫానుగా మారింది. దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ప్రధానంగా దక్షిణ తెలంగాణ జిల్లాల్లో వర్ష ప్రభావం ఎక్కువగా ఉంటుందని అంచనా వేసింది. నల్గొండ, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. సూర్యాపేట, మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, రంగారెడ్డి సహా మరో 12 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ అయింది. రాగల 24 గంటల్లో గాలి వేగం పెరిగే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.

ఇన్నర్ విల్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం



తెహెల్కా న్యూస్ భువనగిరి 3-11-2026.

భువనగిరి పట్టణంలోని ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ భువనగిరి శ్రీ ఆర్కే హాస్పిటల్ ఆధ్వర్యంలో చాలా ఫౌండేషన్ సహకారంతో యాద గిరిగుట్ట బాలుర హై స్కూల్ నందు ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ దంత వైద్య శిబిరం నందు డెంటల్ సర్జన్ డాక్టర్ అశ్లేష చే 161 మంది విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి,ప్రెసిడెంట్ స్వాతి ఆధ్వర్యంలో విద్యార్థుల కు టూత్ పేస్ట్ మరియు పెన్ను లు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు దంతాలపై అవగాహన మరియు దంతాల సంరక్షణకు తీసుకోవా ల్సిన జాగ్రత్తలను వివరించారు. విద్యార్థులకు ఇటువంటి ఉచిత దంత పరీక్షలు నిర్వహించి వారి కి అవగాహన కల్పించడం చాలా సంతోషదాయకమని స్కూల్ ప్రిన్సిపల్ శరత్ యామిని పేర్కొ న్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం నందు టీచర్లు నాగమణి రాధిక సభ్యులు కళ్యాణి,వరలక్ష్మి,అని త పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేత సత్యనారాయణ మృతి కాంగ్రెస్కు తీరని లోటు ఎమ్మెల్యే పద్మావతి, రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

కోదాడ ,నవంబర్ 3(తెహెల్కా న్యూస్



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మునగాల మాజీ ఎంపీపీ ఏనుగుల జయమ్మ భర్త ఏనుగుల సత్యనారాయణ (80) గత కొంతకాలంగా అనారో గ్యానికి గురై మంగళవారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల స్థానిక ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ వ్యవసా య మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి సుధీర్ తిరుపతమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి ,పాద సీతయ్య ,వంగవీటి రామారావు, నల్లపాటి శ్రీనివాసరావు, మొక్క బిక్షపతి, బూతుకూరు వెంకట్ రెడ్డి, బజ్జూరు వెంకటరెడ్డి, కీసర సంతోష్ రెడ్డి , వరప్రసాద్ రెడ్డి, ముసుకు శ్రీనివాస్ రెడ్డి , తదితరులు సంతాపం తెలిపి నివాళులర్పించారు ఆయన మృతి పార్టీకి కుటుంబానికి తీరని లోటు అని అన్నారుద.

చెకుముకి సైన్స్ సంబురాలు విజయవంతం చేయండి!

సూర్యాపేట, నవంబర్ 3 (బ్యూరో చీఫ్ వై వి)

సామాన్య ప్రజానీకంలో సైన్స్ ను ప్రచారం చేస్తూ రాజ్యాంగం నిర్దేశించిన శాస్త్రీయ దృక్పథాన్ని ప్రజలు అలవర్చుకొనేందుకు కృషి చేస్తున్న సంస్థ జన విజ్ఞాన వేదిక. "ప్రజల కోసం సైన్స్, ప్రగతి కోసం సైన్స్, శాంతి కోసం సైన్స్, దేశం కోసం సైన్స్, స్వావలంబన కోసం సైన్స్, పర్యావరణ పరిరక్షణ కోసం సైన్స్" అనే నినాదాలతో 1988 ఫిబ్రవరి 28న పురుడు పోసుకున్న జేవీవీ గత 38 సంవత్సరాల కాలంలో అనేక ఉద్యమాలతో తెలుగు ప్రజల జీవితంలో విడదీయలేని భాగంగా పెనవేసుకు పోయింది. సైంటిస్టులు, డాక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతర రంగాలకు చెందిన వృత్తి నిపుణులు సుమారు 40 వేల మంది సభ్యులున్న అతిపెద్ద సైన్సు ప్రచార సంస్థగా రాష్ట్రంలో ఎదిగింది. సైన్సుకు సంబంధించిన ఏ అంశం గురించి చర్చకు వచ్చినా, అనారోగ్య పరిస్థితులు తలెత్తినా, మూఢ నమ్మకాలు చెలరేగినా జనవిజ్ఞాన వేదిక తన కార్యకర్తలతో పరిష్కారాలకై పనిచేస్తున్నది.విజ్ఞాన శాస్త్ర (సైన్స్) ఫలితాలు అందరికీ అందాలంటే ప్రజలు అందరూ అక్షరాస్యులు కావాలనే ఆవశ్యకతను గుర్తించి "అందరికీ విద్య-అందరిదీ బాధ్యత" అనే నినాదంతో అక్షరాస్యతా కార్యక్రమాన్ని ఒక మహాటరీద్యమంగా నిర్వహించింది. పాఠ్యపుస్తకాల్లో సీతమ్మ కథ ద్వారా మహిళల్లో చైతన్యం నింపి "సారా నిషేధం" దాకా ఉద్యమింపజేసింది. విద్యా బోధనలో అనేక నూతన విధానాల్ని ఆవిష్కరించింది. వేలాది మంది "సైన్స్ ఉపాధ్యాయులకు శిక్షణ" ఇచ్చింది. అశాస్త్రీయ వైద్యాలకు వ్యతిరేకంగా బృహత్తర ప్రచారం నిర్వహించింది. కళాజాతాలతో ప్రజలకు వినోదాన్ని, విజ్ఞానాన్ని పంచింది. పర్యావరణ పరిరక్షణకై "చెట్లు నాటితే క్షేమం---చెట్లు నరికితే క్షామం" అని నినదించి, రాష్ట్రమంతటా చెట్లు నాటి పలువురి ప్రశంసలనందుకొంది. అన్ని మౌలిక విలువలకు మూలమైన దేశభక్తిని పెంపొందించడానికి అనేక వర్క్షాపులు నిర్వహించింది. పుస్తకాలు ప్రచురించింది.దేశ సమస్యల మౌలిక పరిష్కారాలు కనుగొనడానికై మేధావులతో వందలాది సెమినార్లు నిర్వహించింది. జేవీవీ కార్యకర్తలు కూల్డింకులలోని కుళ్ళును కడిగారు. చేపమందులోని అశాస్త్రీయతను వెలికితీసారు. దొంగస్వాములు, దొంగబాబాలు, దొంగఎకీర్లు, దొంగపాస్టర్ల బండారాన్ని బయటపెట్టారు. సామాన్య ప్రజానీకంలోనూ, మేధావి వర్గాల్లోనూ, అధికారుల్లోనూ, విద్యార్థినీ విద్యార్థుల్లోనూ జన విజ్ఞాన వేదిక మంచి పేరును సాధించుకుంది. పటిష్టమైన నిర్మాణం, అన్ని జిల్లాల్లో శాఖలు, ప్రజాస్వామ్యయుతమైన కార్యక్రమాల రూపకల్పన, త్యాగశీలత, నిరాడంబరత జన విజ్ఞాన వేదికకు ఆయువుపట్టు. శాస్త్ర ప్రచార రంగంలో జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషిని గుర్తించి భారత ప్రభుత్వం 2005 సంవత్సరంలో అత్యుత్తమ సైన్స్ ప్రచార సంస్థ అవార్డు ఇచ్చి గౌరవించింది. మాతృభాషలో విద్యాబోధనావశ్యతను తెలియ జేసేందుకు గ్రామీణ పేద విద్యార్థులకు సులభశైలిలో మౌలిక, ఆధునిక విజ్ఞాన శాస్త్ర (సైన్స్) సంబంధిత అంశాల్ని పరిచయం చేసేందుకు జనవిజ్ఞాన వేదిక 1990 సంవత్సరం నుంచి ఒక సైన్స్ మాసపత్రికను "విద్యార్థి చెకుముకి" పేరుతో నడుపుతోంది. నేడు తెలుగులో వెలువడుతున్న ఏకైక పూర్తిస్థాయి వైజ్ఞానిక మాసపత్రిక విద్యార్థి చెకుముకి. రాష్ట్ర ప్రభుత్వంచే విద్యార్థినీ, విద్యార్థులు చదువదగిన పత్రికగా "చెకుముకి" పత్రిక గుర్తింపు పొందింది. ఈ చెకుముకి పత్రిక నిర్వహణలో అంతర్భాగంగా ప్రతి సంవత్సరం లక్షలాది విద్యార్థులకు "చెకుముకి సైన్స్ సంబురాలు" పేరుతో ప్రతిభా పాటవ పరీక్షల్ని గత 37 సంవత్సరాలుగా జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తోంది. చెకుముకి సైన్స్ సంబురాలను నాలుగు దశల్లో... పాఠశాల స్థాయి, మండల స్థాయి, జిల్లాస్థాయి, ఆ తర్వాత రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్నాము. విద్యార్థుల్లో సైన్స్ పట్ల అసక్తిని కల్గించడానికి, పరిశీలనా శక్తిని పెంచడానికి, శాస్త్రీయ దృక్పథం అలవర్చడానికి, సృజనాత్మతకతను పెంపొందించేందుకు, వారిలో దాగివున్న అంతర్గత శక్తులను వెలికితీసేందుకు ప్రతి సంవత్సరం లక్షలాది విద్యార్థులకు "చెకుముకి సైన్స్ సంబురాలు" పేరుతో ప్రతిభా పాటవ పరీక్షల్ని గత 37 సంవత్సరాలుగా జనవిజ్ఞాన వేదిక నిర్వహిస్తోంది.

-ఈ 2026 సంవత్సరం చెకుముకి సైన్స్ సంబురాలు నిర్వహింపబడే తేదీలు:

పాఠశాల స్థాయి పరీక్ష నవంబర్ 12న జరగనుంది. (దీనిలో రాష్ట్రంలోని 33 జిల్లాల్లో సుమారు 7500ంలకు పైగా పాఠశాలల నుండి 6 లక్షల మందికి పైగా విద్యార్థులు పాల్గొంటారు).మండల స్థాయి పరీక్షలు నవంబర్ 21 న జరగనుంది. (ఈ మండలస్థాయి చెకుముకి సైన్స్ సంబురాల పరీక్షల్లో, రాష్ట్రంలోని సుమారు 550ం మండలాల్లో 36 వేలమంది విద్యార్థులు పాల్గొంటారు).జిల్లా స్థాయి పరీక్షలు నవంబర్ 28 న జరుగుతుంది. (ఈ జిల్లాస్థాయి పోటీల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో, సుమారు 12 వేలమంది విద్యార్థులు పాల్గొంటారు).ప్రతీ జిల్లా నుండి నాలుగు టీముల చొప్పున 33 జిల్లాల నుండి 132 టీములు రాష్ట్ర స్థాయి సైన్స్ సంబురాల్లో పాల్గొంటాయి. ఈసారి రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబురాలను 2026 డిసెంబర్ 11, 12, 13 తేదీలలో మేడ్చల్ జిల్లాలో



CMR కాలేజీలో నిర్వహించడం జరుగుతుంది. ఈ రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబురాలలో 33 జిల్లాల నుండి 132 టీములు అనగా 396 మంది ఎంపిక చేయబడిన విద్యార్థులు, 132 గైడ్ టీచర్లు హాజరవుతారు. ప్రఖ్యాత శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, మేధావులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.మూడు రోజులు జరిగే రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబురాల కార్యక్రమంలో విద్యార్థులకు రాత పరీక్ష, ఆక్టివిటి రౌండ్, క్విజ్, విజువల్ రౌండ్, క్రియేటివ్ రౌండ్, సైన్స్ ప్రయోగాలపై పోటీలు నిర్వహిస్తాము. సైన్స్ సెమినార్లు, శాస్త్రవేత్తలతో ముఖాముకి, ఆకాశ దర్శనం, సైన్స్ ఎగ్జిబిషన్, మిరాకిల్ ఎక్స్పోజర్, సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్ మ్యాజిక్, సైన్స్ గేములు, చరిత్రగతినిమార్చిన శాస్త్రవేత్తల ఎగ్జిబిషన్, వివిధ ప్రతిభా పాటవ పోటీలు, ఫీల్డ్ ట్రిప్, పుస్తక ప్రదర్శన, సైన్స్ కార్నివాల్ (స్ట్రీట్ సైన్స్ షో), ఇస్రో ఎగ్జిబిషన్లు అదనపు ఆకర్షణలుగా ఉంటాయి. గతంలో మేము నిర్వహించిన అనేక విద్యా, వైజ్ఞానిక, సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలను రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రజలు ఆదరించారు. ఆతిథ్యమిచ్చారు. వాటిని విజయవంతం చేయడానికి ఎంతో సహకరించారు. ఆ విధంగానే ఈ సైన్స్ సంబురాల నిర్వహణలో కూడా అన్ని జిల్లాలకు చెందిన వివిధ సంస్థలు, సైన్స్ అభిమానులు, మేధావులు, నాయకులు, విద్యాసంస్థలు, ఉపాధ్యాయులు, ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని కోరుతున్నాము. పాఠశాల స్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి ఉ రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబురాలు విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సైదులు, జాఫర్ కోరారు.



బంగారం ధరలు



manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES

24 kt	₹	1,39,640	10gms
22 kt	₹	1,28,000	10gms
SILVER	₹	1,85,900	1kg

Contact: 6309 111299 | 99120 10888

31వ వార్డులో విద్యుత్ సమస్య లు పరిష్కరించాలి

-ఎస్ఈ ట్రాన్స్కోకు వినతిపత్రం

తెహెల్కా న్యూస్ భువనగిరి 3-11-2026.



భువనగిరి పట్టణంలోని 31వ వార్డులో ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా విద్యుత్ సమస్యల ను పరిష్కరించాలని కోరుతూ జిల్లా ఎస్ఈ ట్రాన్స్కో కందాల సురేష్ కి వినతిపత్రం సమర్పిం చడం జరిగింది. ఈ సందర్భంగా 31వ వార్డులో రహదారుల మధ్యలో ఉన్న వి ద్యుత్ స్తంభా లను పక్కకు మార్చాలని,దెబ్బతిన్న విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాల ను ఏర్పాటు చేయాలని,విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మ లనుతొలగించాలని వినతి పత్రం లో కోరడం జరిగింది. దీనిపై స్పంది ంచిన ఎస్ఈ కందాల సురేష్ సమస్యలను పరిశీలిం చి తగిన చర్యలు తీసుకుంటామ ని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షఫీక్ అహ్మద్, సతీష్,బానోత్ సంతోష్ తదితరు లు పాల్గొన్నారు.

డిజిటల్ లావాదేవీల్లో జాగ్రత్తే సైబర్ నేరాలకు అసలైన రక్షణ

-అవగాహన పోస్టర్లను ఆవిష్కరిం చిన జిల్లాఎస్పీ అక్షాన్ష్ యాదవ్.



తెహెల్కా న్యూస్ భువనగిరి 3-11-2026.

భువనగిరి ఎస్పీ క్యాంప్ కార్యాల యంలో సైబర్ నేరాల నివారణ, సైబర్ భద్రతపై ప్రజల్లో అవగాహ న కల్పించేందుకు రూపొందించి న ప్రత్యేక అవగాహన పోస్టర్లను యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ..ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాలురోజురోజుకూ పెరు గుతున్న నేపథ్యంలో ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులనుంచి వచ్చే ఫోన్ కాల్స్,మెసేజ్లు, అనుమానాస్పద లింకులు, నకిలీ వెబ్సైట్ల పట్ల జాగ్రత్తగా ఉండాల ని తెలిపారు. ఎవరితోనూ ఓ్టీపీ, బ్యాంక్ ఖాతా వివరాలు,UPI PIN వంటి వ్యక్తి గత సమాచారాన్ని పంచుకోవద్ద ని,సైబర్ మోసానికి గురైతే వెంట నే 1930 హెల్ప్లైన్ నంబర్కు లేదా cybercrime.gov.in వెబ్ సైట్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండటంతో పాటు ఇతరులకు కూడా అవగా హన కల్పించాలని ఎస్పీ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ఎస్ఐలు నాగరాజు, అశోక్,వెంకటేష్ పాల్గొన్నారు.

జూనియర్,యూత్ రెడ్ క్రాస్ క మిటీలతో విద్యార్థులు, యువత లో సేవాభావం,సామాజిక చైత న్యం పెంపొందించాలి

-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.

తెహెల్కా న్యూస్ భువనగిరి 3-11-2026.



పాఠశాలలు,కళాశాలల్లో జూని యర్,యూత్ రెడ్ క్రాస్ కమిటీల ఏర్పాటు చేయాలి.అర్హులైనయు వతను రక్తదానానికి ప్రోత్సహిం చాలి.ఎల్నినో ప్రభావాల పైవిద్యా ర్థులు,మహిళలు,ప్రజలకు అవ గాహన కల్పించాలి. మంగళవారం జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రెడ్ క్రా స్ జిల్లా మేనేజింగ్ కమిటీ సమా వేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ..విద్యార్థి దశ నుంచే యువ తను సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహించి, సమాజా నికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని సూ చించారు. అర్హులైన యువత రక్త దానం చేసేలా వారిలో అవ గాహన కల్పించిప్రోత్సహించాలన్నారు జిల్లాలో రెడ్ క్రాస్ సేవా కార్యక్ర మాలను మరింత విస్తృతం చే సేందుకు గ్రామాలు,పాఠశాలలు, కళాశాలల్లో సేవ లను అందుబా టులోకి తీసుకురావాలని,ఇందు కు దివీస్ సంస్థ సహకారం తీసు కోవాలని సూచించారు. ఎల్నినో ప్రభావాలపైజిల్లా ప్రజల కు,ముఖ్యంగా విద్యార్థులు,యు వత,మహిళలకు అవగాహన కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం రెడ్ క్రాస్ ఆధ్వర్యం లో ఎల్నినోపై రూపొందించిన అవగాహన కరపత్రాలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి,రెవి న్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి బి.సురేష్ రెడ్డి,డీఎంహెచ్ఓ డాక్ట ర్ మనోహర్,రెడ్ క్రాస్ ప్రతినిధు లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ భవన నిర్మాణం, సంస్థ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన సేవా కార్యక్రమాలు తదితర అంశాల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ సద్ది వెంక టరెడ్డి,వైస్ చైర్మ న్ రెడ్డి బాలాజీ,ట్రెజరర్ ఎం.ఏ. రహీం,స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ జి. లక్ష్మీనరసిం హారెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ గురుకు లాల ప్రిన్సిపాళ్లు,స్త్రీ,శిశు సంక్షేమ శాఖ,దివ్యాంగుల సంక్షే మ శాఖ ప్రతినిధులు, రెడ్ క్రాస్ డైరెక్టర్లు తదితరులుపాల్గొన్నారు

భువనగిరి,వలిగొండ బస్టాండ్ల అభివృద్ధితో పాటు అదనపు బస్సులు ఏర్పాటు చేయాలి

-మంత్రి పొన్నం ప్రభాకర్ను కోరిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

తెహెల్కా న్యూస్ భువనగిరి 3-11-2026.



తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని భువ నగిరి నియోజకవర్గ శాసనసభ్యు లు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మర్యా ్పూర్వకంగా కలిసి భువ నగిరి, వలిగొండ బస్టాండ్లను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని, ప్రయాణికుల అవస రాలకు అనుగుణంగా నియోజక వర్గంలో అదనపు బస్సు సర్వీసు లను ఏర్పాటు చేయాలనిమంత్రి ని కోరారు. నియోజకవర్గంలో ప్రజా రవాణా వ్యవస్థను మరిం త మెరుగుపరిచి,ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిం చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కుత్బుల్లాపూర్ సాయిబాబా నగర్ పరిధిలో ప్రజా సమస్యలపై పాదయాత్ర

కుత్బుల్లాపూర్ : నవంబర్ 03 : తెహెల్కా న్యూస్



కుత్బుల్లాపూర్ 292 డివిజన్, సాయిబాబా నగర్ పరిధిలో నెలకొన్న యు జి డి సమస్యలపై బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీ వారాల వినోద్ కుమార్ , హెచ్ఎం డబ్ల్యూ ఎస్ మేనేజర్ కౌశిక్ తో కలిసి సమస్యలున్న ప్రాంతాల్లో పాదయాత్ర చేయడం జరిగింది.కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్ సూచన మేరకు ఈ పాదయాత్ర నిర్వహించి, స్థానికంగా ఉన్న యూ జి డి , డ్రైనేజీ సమస్య లను స్వయంగా పరిశీలించి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారాల వినో ద్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దృష్టికి ఈ సమస్యలను తీసుకువెళ్లి, అధికా రుల తో మాట్లాడి త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ పాద యా త్రలో బి ఆర్ స్ నాయకులు రాజ్ కుమార్ ముదిరాజ్, జహీర్, కావలి రవి, ముది రాజ్ తో పాటు స్థానికులు, మహిళలు, BRS కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

రెండున్నర లక్షల ఎల్ఓసి ని అందజేసిన షబ్బీర్ అలీ

కామారెడ్డి, నవంబర్ 3, తెహెల్కా న్యూస్ ,



కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల ంవాడి గ్రామానికి చెందిన ఎన్. పెద్ద నర్సా ండ్డి ఆపరేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 2,50,000/- విలువైన ఎల్ ఓ సి పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ వారి కుటుంబశీ సభ్యుల కు అందజేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల పాత్ర కీలకం

-ఓటరు నమోదుపై డా. సూర్యనారాయణ రెడ్డి అవగాహన



తెహెల్కా న్యూస్ భువనగిరి 3-11-2026.

తెలంగాణలో జరగనున్న పట్టభ ద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యం లో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాల ని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ,పీజీ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు,ప్రముఖ విద్యా వేత్త డా. సూర్యనారాయణ రెడ్డి పిలుపుని చ్చారు.ఈ సందర్భంగా పట్టణంలోని జాగృతి డిగ్రీ,పీజీ కళాశాలలో అ ధ్యాపకులు, పట్టభద్రులతో సమా వేశమై ఓటరు నమోదు ప్రాధా న్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. పట్టభద్రుల సమస్యలు, విద్యా వంతుల హక్కులు,ఆకాం క్షలు శాసనమండలిలో ప్రతిబిం బించాలంటే ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాల ని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని,అర్హులైన యువత, ఉద్యోగులు, ఉపాధ్యా యులు, నిరుద్యోగ పట్టభద్రులు తప్పనిసరిగా ఓట రుగా నమోదు చేసుకోవాలని కోరారు. పట్టభద్రుల భాగస్వామ్యంతో ప్రజా స్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ సింగన బోయిన మల్లేశం,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

గాజులరామారంలో అక్రమ నిర్మాణం.. పట్టించుకోని మున్సిపల్ అధికారులు!



గాజులరామారం, తెహెల్కా న్యూస్

గాజులరామారం మహదేవపురం కైలాష్ హిల్స్ రోడ్ నెం.17 లోని JMR కన్స్ట్రక్షన్స్ (Dream Square, Plot No:65) పక్కన అనుమతులు లేకుండా G+3 బిల్డింగ్ నిర్మాణం జరుగుతున్నట్లు స్థానికుల ఆరోపణ. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతు న్నా మున్సిపల్ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించు కోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్ నెం.17 ఆనుకొని ఉన్న ఈ బిల్డింగ్ విషయంలో ప్రశ్నించిన వారిని యజ మాని “మున్సిపల్ అధికారులతో మాట్లాడుకో, ఏం చేసుకుంటారో చేసుకో” అంటూ దురుసుగా సమాధానం ఇస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాన్ని అడ్డుకుని చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమం



కుత్బుల్లాపూర్ : నవంబర్ 03 : తెహెల్కా న్యూస్

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితమ్మ ఆదేశాల మేరకు ఉదయం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఉషోదయ టవర్స్ నందు తెలంగాణ రక్షణ సేన మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శీలం వీరేంద్ర కుమార్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బాధ్యులు ఎత్తరి మారయ్య అధ్యక్షతన త్వరలో జరగబోయే హైదరాబాద్ – రంగారెడ్డి–మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో భాగంగా పట్టబద్రుల ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ చామర్తి సీతారాం, బెంజి మెన్ పాల్, ఎల్ పి రాజు, మనీష్ గుప్తా, మొండి సాయి కృష్ణ, సన్నీ గౌడ్, షియాజ్ హుస్సేన్, సాయి, మురళి, షేక్ అమీర్, ఎండీ సిరాజ్, మోస్సిన్ తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరు పట్టభద్రుల ఓటరు నమోదు చేసుకోవాలి -- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



శేర్లింగంపల్లి : నవంబర్ 03 :తెహెల్కా న్యూస్

శేరిలింగంపల్లి నియోజకవర్గానికి సంబంధించి పట్టబ ద్రుల ఓటరు నమోదు కార్యక్రమంపై బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు సంబ ంధిత నాయకులతో హఫీజ్ పేట్ మరియు హైదర్ నగర్ డివిజన్ల ముఖ్య నాయకులు సమావేశం నిర్వహి ంచారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మేడ్చ ల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీ పూర్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టభద్ర దుల ఓటరు నమోదు ప్రక్రియపై నాయకులతో చర్చించి, అర్హులైన పట్టభద్రు లందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలి పారు. గత పట్ట భద్రుల ఓట్ల జాబితా ఆధారంగా పూర్తి వివరాలు సేకరించి అర్హులైన ప్రతి ఒక్కరు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నవంబర్ 6 చివరి తేదీ కావడంతో ఓటర్ నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్ని కల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం నాయకులు అభిమానులు కార్యకర్తలు బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నాయకులు, ప్రజాప్ర తినిధులు సమన్వయంతో కృషి చేయాలని సూచిం చారు. మన ఇళ్లలోని పట్టభద్రులతోపాటు కాలనీ, డివిజన్ తో పాటు పరిచయం ఉన్న ప్రతి ఒక్కరి ఇళ్లలో పట్టభద్రులను గుర్తించి ఓటర్ నమోదు చేపిం చాలి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల నమోదు ప్రక్రియ మొదట మన ఇంటి నుంచి ప్రారంభమవ్వాలి. గతంలో ఓట్లు వేసిన పట్టభద్రులు కూడా తిరిగి ఓటర్ నమోదును చేపించుకొని ఓటు హక్కును వినియో గించుకోవాలి. రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వాన్ని తిరిగి 70 శాతం మంది ప్రజలు కోరుకుంటున్నారని, ఎన్నికలెప్పుడు వస్తాయి, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి ఎప్పుడూ చేస్తామని ప్రజలు ఎదురుచూస్తున్నారు. కానీ నేడు ప్రభుత్వ వైఫల్యాలు, పాలనలో కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత, యువతను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్న తీరును ప్రజలకు వివరించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి కృషిచేయాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపులో మంచి మెజారిటీ సాధించేలా నాయకులు, కార్యకర్తలకు కృషి చేయాలి. ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు సంబంధిత నాయకులు పాల్గొన్నారు.

నిత్యవసర ధరలు తగ్గించాలి - ప్రజలకు న్యాయం చేయాలి!

-నిత్యావసర ధరల పెరుగుదలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ బీఆర్ఎస్ మహిళా విభాగం మౌన ప్రదర్శన.ముఖ్య అతిథిగా పాల్గొన్న -- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.



ఎల్బీనగర్,నవంబర్ 03 తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలపై పడుతున్న ఆర్థిక భారాన్ని నిరసిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఎల్బీనగర్ బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మార్కెట్ నుంచి ఎల్బీనగర్ చౌరస్తా వరకు మౌన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్నప్పుడు ఉన్న ధరలు, 2026లో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉన్న ధరలను పోలుస్తూ రూపొందించిన పట్టికను ప్రదర్శించారు. బియ్యం,వంట నూనె, గ్యాస్ సిలిండర్, పాలు, చక్కెర, కందిపప్పు, గుడ్లు, ఉల్లిపాయలు, టమోటాలు తదితర నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను ప్రజల దృష్టికి తీసుకెళ్లారు.నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకూ పెరుగుతుండటంతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాల నెలవారీ బడ్జెట్‌పై తీవ్ర ప్రభావం పడుతోందని మహిళా విభాగం ఆందోళన వ్యక్తం చేసింది.ముఖ్యంగా కుటుంబ ఆర్థిక వ్యవహారాలను నిర్వహించే మహిళలు పెరుగుతున్న ధరలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంతో పాటు, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని మహిళా విభాగం డిమాండ్ చేసింది.ప్రజలకు కావాల్సింది కేవలం హామీలు కాదు..పెరుగుతున్న ధరల నుంచి ఉపశమనం కూడా అని ఎల్బీనగర్ బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం నుంచి పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం సీనియర్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా, సదాశివపేట మండల వ్యవసాయ అధికారి ఏసీబీ కి చిక్కారు

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్

03.11.2026న మధ్యాహ్నం సుమారు 1:00 గంటలకు, సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల వ్యవసాయ అధికారి (AO) జి. రమేష్‌ను, ఆయన కార్యాలయంలోనే ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఫిర్యాదుదారుని అల్లుడు నిర్వహిస్తున్న ఎరువుల వ్యాపారం ఎటువంటి ఆటంకాలు లేకుండా సాగేలా చూసేందుకు, ఈ అధికారి లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తుండగా పట్టుబడ్డారు. మొత్తం 30,000 లంచం అడగగా, అందులో భాగంగా అక్టోబర్ 19, 2026న ఇప్పటికే 10,000 తీసుకున్నారు.ప్రస్తుతం లంచం సొమ్ము 20,000ను ఆయన వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. ఈ అధికారి తన ప్రభుత్వ విధులను అక్రమంగా, నిజాయితీ లేకుండా నిర్వహించి, అక్రమ లబ్ధి పొందాలని ప్రయత్నించారు. దీనితో, సదరు వ్యవసాయ అధికారిని అరెస్టు చేసి, హైదరాబాద్‌లోని ఎస్‌పీఈ & ఏసీబీ కేసుల విచారణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టు (II అదనపు ప్రత్యేక న్యాయమూర్తి కోర్టు) ముందు హాజరు పరుస్తున్నారు. ఈ కేసుపై విచారణ కొనసాగుతోంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుని వివరాలను గోప్యంగా ఉంచారు.

1064 (టోల్ ఫ్రీ నంబర్)కు కాల్ చేయండి

ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేస్తే, చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ ‘1064’ను సంప్రదించవచ్చు. అలాగే, వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (Telangana ACB), మరియు ఎక్స్/ట్విట్టర్ (@Telangana ACB) వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా తెలంగాణ ఏసీబీని సంప్రదిం చవచ్చు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధాన బహిరంగ ప్రదేశాల్లో ఏసీబీకి సంబంధించిన క్యూఆర్ కోడ్ (QR Code) అందుబాటులో ఉంది. ఫిర్యాదు దారుని పేరు వివరాలు పూర్తిగా గోప్యంగా

ఉంచబడతాయి.

క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం పెంపొందుతాయి: ఎస్పీ రాజేష్ చంద్ర

తెహెల్కా న్యూస్ నవంబర్ 3, కామారెడ్డి ప్రతినిధి:

క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం, క్రమశిక్షణ, పట్టుదలను పెంపొందిస్తాయని జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఐపీఎస్ అన్నారు. జోనల్ స్థాయి క్రికెట్ పోటీలు, ఎంపిక ప్రక్రియలో పాల్గొన నున్న కామారెడ్డి జిల్లా పోలీస్ క్రికెట్ జట్టు క్రీడాకా రులకు మంగళవారం ఆయన క్రికెట్ జెర్సీలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది విధి నిర్వహ ణలో నిరంతరం పని ఒత్తిడికి గురవుతుం టారని, అలాంటి వారికి క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిం చడంతో పాటు ఒత్తిడిని అధిగమించేందుకు ఎంత గానో దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు జట్టుగా పనిచేసే నైపుణ్యం, క్రమశిక్షణ అలవడతాయని తెలిపారు. జోనల్ స్థాయి క్రికెట్ పోటీల్లో కామారెడ్డి జిల్లా జట్టు క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకుని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాం క్షించారు. క్రీడల్లో గెలుపోటములను సమా నంగా



స్వీకరిస్తూ నిరంతరం సాధన చేయాలని సూచిం చారు. అదేవిధంగా యువత మత్తు పదార్థాలు, ధూమపానానికి దూరంగా ఉండాలని, క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. క్రీడలను జీవితంలో భాగం చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడు కుంటూ ఉన్నత భవిష్యత్తును నిర్మించుకోవాలని ఎస్పీ సూచించారు.

నకిలీ కరెన్సీ ముద్రణ ముఠా గుట్టురట్టు

– నలుగురు నిందితుల అరెస్ట్, రూ. 6.78 కోట్ల విలువైన నకిలీ కరెన్సీ స్వాధీనం.

అబ్దుల్లాపూర్ మెట్టు,నవంబర్ 03,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

సాంకేతిక ఆధారాలు మరియు నిర్దిష్ట సమాచారంతో, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మహేశ్వరం జోన్‌కు చెందిన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు,

ఎస్ఓటి షాద్‌నగర్ బృందంతో కలిసి నకిలీ కరెన్సీ నోట్ల తయారీలో పాల్గొన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న (ఏ1) మదుపోజు కర్ణాకర్, (ఏ2) చిన్నోల్ల మాణిక్య రెడ్డి, (ఏ3) చెరుకుపల్లి రత్నాకర్ రెడ్డి, (ఏ4) కరణం అజయ్ కుమార్‌లను 01.11.2026న రాత్రి 10:15 గంటలకు వాహన తనిఖీల సమయంలో అరెస్ట్ చేశారు. అబ్దుల్లా పూర్‌మెట్, రంగారెడ్డి జిల్లా, జాతీయ రహదారి -65పై రామోజీ ఫిల్మ్ సిటీ ప్రధాన ద్వారం ఎదురుగా బాలాజీ ధాబా సమీపంలో వీరిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 7డిక్యూ, 447301, 7డిక్యూ, 447302,7డిక్యూ, 447303, 7డిక్యూ, 447304, 2బిఎల్ 101309, 2BL 101311,2 బిఎల్ 101312,2 బిఎల్ 101313 అనే సీరియల్ నంబర్లతో ఉన్నట్లు పేర్కొన్న రూ. 6,78,00,000 విలువైన నకిలీ కరెన్సీ నోట్లు మరియు ఇతర నేరానికి సంబంధించిన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

-నేరం చేసే విధానం

సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో నిందితులు నకిలీ కరెన్సీ నోట్లను తయారు చేసి మార్కెట్‌లో చలామణి చేయాలని కుట్ర పన్నినట్లు పోలీసుల సమాచారం. మొదట నిందితులు 1,2,4 నకిలీ నోట్ల తయారీకి ప్రయత్నించి విఫలమయ్యారు. అనంతరం నిందితులు 1,2,4,5,6 నకిలీ పోలీసు గుర్తింపు కార్డులు, డమ్మీ పిస్టల్ ఉపయోగించి పోలీసులుగా నటిస్తూ కస్టమర్ల నుంచి డబ్బు వసూలు చేయాలని పథకం వేశారు. ఈ విధంగా ఇద్దరు వేర్వేరు వ్యక్తుల నుంచి వరుసగా రూ. 2,00,000 మరియు రూ. 3,00,000 వసూలు చేసి, ఆ మొత్తాలను తమలో పంచుకున్నట్లు ఆరో పణలు ఉన్నాయి. తదుపరి ఏ 1 నుంచి ఏ 4 వరకు కుంట్లూరులో ఒక ఇంటిని అద్దెకు తీసుకుని, నకిలీ కరెన్సీ తయారీకి అవసరమైన ప్రింటర్లు, స్కానర్, లామినేషన్ యంత్రం మరియు ఇతర పరికరాలను సమకూర్చుకున్నట్లు తెలిపారు. అసలు రూ. 500 నోట్లను స్కాన్ చేయడం, ఫోటోషాప్ సాఫ్ట్‌వేర్‌తో చిత్రాలను సవరించడం, నకిలీ నోట్లను ముద్రించడం వంటి విధానాలను ఏ1 యూట్యూబ్ వీడియోలు మరియు సోషల్ మీడియా కంటెంట్ ద్వారా నేర్చుకున్నట్లు పేర్కొన్నారు. ముద్రించిన నోట్లను కత్తిరించి మార్కెట్‌లో చలామణి చేయాలని వారు ప్రణాళిక వేసినట్లు తెలిపారు. నకిలీ కరెన్సీని చలామణి చేయడానికి చేసిన ప్రయత్నాలు విఫలమైన తర్వాత, ఏ1 మరియు ఏ2 కొత్త పద్ధతిని అనుసరించినట్లు పేర్కొన్నారు. కస్టమర్లకు 1:3 లేదా 1:4 నిష్పత్తిలో నకిలీ కరెన్సీ ఇస్తామని చెప్పి, మొదట అసలు కరెన్సీ చూపించి నమ్మకం కలిగించేవారు. అనంతరం ముఠా సభ్యులు నకిలీ పోలీసు గుర్తింపు కార్డులు, వాకీటాకీలు, డమ్మీ పిస్టళ్లతో పోలీసులుగా నటిస్తూ, నకిలీ నంబర్ ప్లేట్లు ఉన్న వాహనాల్లో వచ్చి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బెదిరించి, కస్టమర్ల అసలు డబ్బును దోచుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

-నమోదైన / ఒప్పుకున్న కేసు

1. క్రైమ్ నం. 860/2026 -- భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు 178,179, 180, 181, 318(4), 204, 205, 351(2), 61(2) 3(5), అలాగే ఇండియన్ వైర్లెస్ టెలిగ్రాఫీ యాక్ట్ సెక్షన్లు 3 మరియు 6; అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్.

-నిందితుల వివరాలు

1.ఏ1 మదుపోజు కర్ణాకర్, తండ్రి: కృష్ణ, వయస్సు 27 సంవత్సరాలు, కులం: చారి, వృత్తి: వ్యాపారం. చిరునామా: ఇంటి నెంబర్.1-65,ఉప్పరిగూడ గ్రామం, ఇబ్రహీంపట్నం మండలం, రంగారెడ్డి జిల్లా. మొబైల్: 9391689579. ఆధార్: 8854 4059 5141.

2.ఏ2 చిన్నోల్ల మాణిక్య రెడ్డి, తండ్రి: చంద్ర రెడ్డి, వయస్సు 52 సంవత్సరాలు, కులం: రెడ్డి, వృత్తి: వ్యాపారం. చిరునామా: ప్లాట్ నం. 778, వివేకానంద నగర్ కాలనీ, చర్చి సమీపంలో, గేట్ నం. 1,కూకట్‌పల్లి, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా. మొబైల్: 8019030611. ఆధార్: 9866 5291 4000.

3.ఏ3 చెరుకుపల్లి రత్నాకర్ రెడ్డి, తల్లి/తండ్రి వివరాల్లో పత్రంలో పేర్కొన్న పేరు: భాగ్యలక్ష్మి, వయస్సు 30 సంవత్సరాలు, కులం: రెడ్డి, వృత్తి: డ్రైవర్. చిరునామా:

ఇంటి నెంబర్.1-39, కోసునూరుపల్లి గ్రామం, ధర్మపురి మండలం, జగిత్యాల జిల్లా. మొబైల్: 7013994131.

4. ఏ4 కరణం అజయ్ కుమార్, తండ్రి: మధుసూధన్ రావు, వయస్సు 34 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం. చిరునామా:

ఇంటి నెంబర్ .4-100-29/దీ, సంతోష్ నగర్, ఏనుగొండ, మహబూబ్‌నగర్ జిల్లా. మొబైల్: 9390148268.

-పరారీలో ఉన్న నిందితులు

5. ఏ 5 జెల్లి వెంకటేష్, తండ్రి: అంజనేయులు, వయస్సు 30 సంవత్సరాలు, కులం: బిసి --ముదిరాజ్, వృత్తి:జెసిబి మెకానిక్. చిరునామా: ప్లాట్ నం. 70, సాయి నగర్ కాలనీ, పెద్ద అంబర్‌పేట్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా. స్వస్థలం: ఇంటి నెంబర్

1-112, ముచ్చింతల్ గ్రామం, కౌకుంట్ల మండలం, మహబూబ్‌నగర్ జిల్లా.

6. ఏ 6 కుంజా బాలరాజు, తండ్రి: బాబు రావు, వయస్సు 46 సంవత్సరాలు, వృత్తి: రియల్ ఎస్టేట్ వ్యాపారం. చిరునామా: పాత మమత మెడికల్ కాలేజీ ఎదురుగా, రోటరీ నగర్, ఖమ్మం జిల్లా. స్వస్థలం: సూరారం గ్రామం, జూలూరుపాడు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

7. ఏ7 కాంపసాటి శ్రీనివాస్, తండ్రి: రాములు, వయస్సు 38 సంవత్సరాలు, కులం: యాదవ, వృత్తి: వ్యవసాయం. చిరునామా: ఇంటి నెంబర్

6/99, సూరారం గ్రామం, జూలూరుపాడు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. మొబైల్: 8008517817.

- స్వాధీనం చేసుకున్న వస్తువులు



2.పేపర్ కట్టింగ్ మెషిన్ -- 1
3.ఎప్సన్ కలర్ ప్రింటర్ -- 1
4.ఛార్జర్‌తో కూడిన డెల్ ల్యాప్‌టాప్ -- 1
5. శామ్‌సంగ్ లేజర్ ప్రింటర్ -- 1
6. కరెన్సీ లెక్కించే యంత్రం.
7. కరెన్సీ బండ్లింగ్ యంత్రం. -- 1
8.హెచ్పి కలర్ లేజర్ జెట్ ప్రో ప్రింటర్ -- 1
9. హెచ్ పి కలర్ ప్రింటర్
(హెచ్పి స్మార్ట్ ట్యాంక్ 585) -- 1
10.లామినేషన్ యంత్రం బిఎస్ బి గోల్డ్ మోడల్ -- 1
11.ఎప్సన్ బ్లాక్ ఇంక్ బాటిళ్లు -- 23
12.ఎప్సన్ పసుపు ఇంక్ బాటిళ్లు -- 7
13. ఎప్సన్ నీలం ఇంక్ బాటిళ్లు -- 13
14. ఎప్సన్ మజెంటా/పింక్ ఇంక్ బాటిళ్లు -- 8 15. పారదర్శక తెలుపు పేపర్ రోల్ -- 1
16.జెకె ఎక్సెల్ బాండ్ పేపర్ బండిళ్లు-- 12 17.కర్ణాకర్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఉన్న స్టాంపులు -- 2
18.ఆకుపచ్చ రియాక్టివ్ ఫాయిల్ రోల్స్ --319. గాంధీ షాడో స్టాంప్ -- 1
20.టీఎస్09 ఈ ఈ 1535 రిజిస్ట్రేషన్ నంబరు ఉన్న నంబర్ ప్లేట్లు -- 2
21. టీఎస్ 07 జే హెచ్ 1762 రిజిస్ట్రేషన్ నంబరు ఉన్న నంబర్ ప్లేట్లు -- 2
22. ఎం హెచ్ 02 ఈ ఈ 8646 రిజిస్ట్రేషన్ నంబరు ఉన్న నంబర్ ప్లేట్లు -- 2
23. మడతపెట్టే టేబుళ్లు -- 2

-కేసు వివరాలు

01.11.2026న రాత్రి సుమారు 8:00 గంటలకు, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ ఎస్సై మరియు సిబ్బందికి, టీఎస్ 04 ఈవై 7291 నంబరు గల మారుతి డిజైర్ కారులో నలుగురు వ్యక్తులు నకిలీ కరెన్సీ నోట్లను విజయవాడకు తరలిస్తున్నారని, వారు జాతీయ రహ -65పై రామోజీ ఫిల్మ్ సిటీ ఎదురుగా ఉన్న బాలాజీ ధాబా మార్గంలో వెళ్తున్నారని విశ్వసనీయ సమా చారం అందింది. పై అధికారికి సమాచారం ఇచ్చిన అనం తరం ఎస ఇద్దరు మధ్యవర్తులు, క్లూస్ టీమ్ మరియు పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసుకుని, రాత్రి 10:15 గంటలకు వాహన తనిఖీలు నిర్వహించారు. అనుమానిత కారును ఆపి తనిఖీ చేయగా, అందులో నలుగురు వ్యక్తులు ఉన్నారు. కారు డిక్కీలో బూడిద రంగు సంచిలో 500 రూపాయల నోట్లుగా అనుమానించిన 16 కట్టలు (1,600 నోట్లు, మొత్తం విలువ రూ. 8 లక్షలు), ఒక డమ్మీ పిస్టల్, రెండు బావోఫెంగ్ వాకీటాకీ సెట్లు, మూడు నకిలీ పోలీసు గుర్తింపు కార్డులు లభించాయి. రామోజీ ఫిల్మ్ సిటీలోని సెక్యూరిటీ గదిలో మధ్యవర్తుల సమక్షంలో నిర్వహించిన నేరాంగీకార--స్వాధీన ప్రక్రియలో, పై నకిలీ కరెన్సీ కట్టలు, నకిలీ పోలీసు గుర్తింపు కార్డులు, డమ్మీ పిస్టల్, వాకీటాకీ సెట్లు, నాలుగు మొబైల్ ఫోన్లు మరియు మారుతి డిజైర్ కారును స్వాధీనం చేసుకున్నారు. నిందితులు హయత్‌నగర్ మండలం కుంట్లూరులో అద్దె ఇంట్లో నకిలీ కరెన్సీ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడైందని పత్రంలో పేర్కొన్నారు. కలర్ ప్రింటర్లు, లేజర్ ప్రింటర్, ఎప్సన్ ప్రింటర్-కమ్-స్కానర్, ల్యాప్‌టాప్, లామినేషన్ యంత్రం, కరెన్సీ కట్టింగ్ యంత్రం, ఏ4 పేపర్ తదితర పరికరాలను ఉపయోగించి నకిలీ రూ. 500 నోట్లను తయారు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అసలు కరెన్సీ నోట్ల చిత్రాలు, కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ మరియు ముద్రణ పరికరాలను ఉపయోగించి పెద్ద మొత్తంలో నకిలీ నోట్లను తయారు చేసినట్లు, అలాగే నకిలీ పోలీసు గుర్తింపు కార్డులు, డమ్మీ పిస్టళ్లు, వాకీటాకీలతో పోలీసులుగా నటించి కొనుగో లుదా రులు మరియు ఇతరులను బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నా యి. నిందితులు వెల్లడించిన సమాచారం ఆధారంగా పోలీ సులు కుంట్లూరులోని అద్దె ఇంటిని తనిఖీ చేసి, రూ. 6.7 కోట్ల విలువైనట్లు పేర్కొన్న 134 కట్టల అనుమానిత నకిలీ రూ. 500 నోట్లు, ప్రింటర్లు, ల్యాప్‌టాప్, లామినేషన్ యం త్రం, కట్టింగ్ యంత్రం మరియు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.వాహనం మరియు అద్దె ఇంటి నుంచి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపిన మొత్తం అనుమానిత నకిలీ కరెన్సీ విలువ రూ. 6.78 కోట్లు. ఈ తయారీ మరియు చలామణి నెట్‌వర్క్‌లో ఏ1 నుంచి ఏ4 వరకు నిందితుల పాత్రతో పాటు, ఇతర సహచరులను గుర్తించి, మిగిలిన నిందితుల ప్రమేయాన్ని నిర్ధారించేందుకు దర్యాప్తు కొనసాగుతోంది. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డా.తరుణ్ జోషి,ఐపీఎస్; మహేశ్వరం జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె.నారాయణ రెడ్డి, ఐపీఎస్; ఇబ్రహీం పట్నం డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కే.పి.వి రాజు; ఎస్ఓటి షాద్‌నగర్ జోన్ ఇన్‌స్పెక్టర్ భూపాల్ శ్రీధర్; అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్ రాజు మరియు అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్, ఎస్ఓటి షాద్ నగర్ జోన్ సిబ్బంది పర్యవేక్షణలో ఈ కేసును ఛేదిం చారు. నకిలీ కరెన్సీ ముద్రణ చలామణి ముఠాను విజయ వంతంగా గుర్తించి, ఏ 1 నుంచి ఏ 4 వరకు నిందితులను అదుపులోకి తీసుకుని, నేరానికి ఉపయోగించినట్లు పేర్కొన్న ఇతర వస్తువులతో పాటు రూ. 6.78 కోట్ల విలువైన నకిలీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్

వరద నీటి పైపులైన్ నిర్మాణం కోసం రూ. 5.95 కోట్ల నిధులు మంజూరు!

-మధుయాష్కి గౌడ్ కృషితో సాహెబ్ నగర్, బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ల ప్రజలకు వరద ముంపు సమస్య నుంచి విముక్తి.

ఎల్బీనగర్,నవంబర్ 03,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

సాహెబ్ నగర్, బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న వరద ముంపు సమస్యకు త్వరలో పరిష్కారం లభించనుంది. ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ ప్రత్యేక చొరవతో బి.ఎన్.రెడ్డి నగర్‌లోని కాప్రాయి చెరువు నుంచి హయత్ నగర్‌లోని కుమ్మరికుంట వరకు వరద నీటి పైపులైన్ నిర్మాణానికి రూ. 5.95 కోట్ల నిధులు మంజూరయ్యాయి. అంతేకాకుండా టెండర్ ప్రక్రియ కూడా పూర్తయింది. త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. ఇటీవల మధుయాష్కి గౌడ్ కాప్రాయి చెరువును సందర్శించిన సందర్భంగా పరిసర కాలనీల ప్రజలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు వరద ముంపు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చి తమ ఇబ్బందులను వివరించారు. గత ఏడాది వర్షాకాలంలో వరదల సమయంలోనూ ఎదుర్కొన్న ఇబ్బందులను పలుమార్లు కాలనీవాసులు వివరించారు. ప్రజల సమస్యలపై స్పందించిన మధుయాష్కి గౌడ్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నతాధికారులతో మాట్లాడి, వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రణాళికలు రూపొందించి వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి వర్షాకాలంలో భారీ వర్షాల కారణంగా హరిహరపురం, బి.ఎన్.రెడ్డి నగర్, శ్రీపురం కాలనీ,



గాంధీనగర్, గాంధీనగర్ సౌత్, రంగారెడ్డి కాలనీ, అఖిలాండేశ్వరి నగర్, స్నేహమయి నగర్, పీవీఆర్ కాలనీ, పద్మావతి నగర్, బ్యాంక్ కాలనీ, మైల్‌స్టోన్ తదితర కాలనీలతో పాటు గుర్రంగూడ అటవీ ప్రాంతాన్ని ఆనుకుని ఉన్న పరిసర కాలనీలు వరద ముంపునకు గురవుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పైపులైన్ నిర్మా ణం పూర్తయితే ఆయా ప్రాంతాల ప్రజలకు వరద ముంపు సమస్య నుంచి ఉపశమనం లభించనుంది. ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం చొరవ చూపి నిధులు మంజూరు చేయించడంలో కృషి చేసిన మధుయాష్కి గౌడ్ కి సాహెబ్ నగర్, బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ల ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా... ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తాం! ఈ కార్యక్రమంలో బి.యన్ రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దు గౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్, సాహెబ్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కెతావత్ రమేష్ నాయక్,ఎస్ సి సెల్ చైర్మన్. భవాని సరస్వతి, సీనియర్ నాయకులు చంద్ర కాంత్ గౌడ్, శ్రీ.పాటి రాంబాబు గౌడ్,శంకర్ నాయక్ పారంద స్వామి,చిత్త రంజన్, రామకోటి నాయక్ పాల్గొనడం జరిగింది.

అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి

-మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఆవుల యాదయ్య పిలుపు

తెహెల్కా రంగారెడ్డి జిల్లా నవంబర్ 3ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:



మహేశ్వరం నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవాలని మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఆవుల యాదయ్య పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మాట్లాడు తూ.. పట్టభద్రుల సమస్యలను, నిరుద్యోగ యువతీ యువకు ల సమస్యలను శాసనమండలిలో సమర్థవంతంగా వినిపించే నాయకుడిని ఎన్నుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.సమాజంలో ఓటు హక్కు ఎంతో కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమో దు చేసుకోవాలని సూచించారు.ఓటరు నమోదుకు ఓటరు గుర్తింపు కార్డు,ఆధార్ కార్డు, డిగ్రీ లేదా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్, పాస్‌పోర్ట్ సైజు ఫొటో,మొబైల్ నంబర్ అవసం ఉమని తెలిపారు. అర్హులైన పట్టభద్రులు వెంటనే తమ పేర్లను నమోదు చేసుకోవడంతో పాటు తమ పరిసర ప్రాంతాల్లోని ఇతర పట్టభద్రులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు.రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, నిరుద్యోగ యువత సమస్యలను పరిష్కరించేందుకు శాసనమ ండలిలో గళం వినిపించే సమర్థవంతమైన ఎమ్మెల్సీ అభ్యర్థిని ఎన్నుకోవాల్సిన బాధ్యత పట్టభద్రులపై ఉందని ఆవుల యాదయ్య పేర్కొన్నారు.

‘రామాయణ’ సినిమాకు భారీ ఊరట

పైరసీపై బాంబే హైకోర్టు ఉక్కుపాదం



భారత సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ‘రామాయణ: రైజ్ ఆఫ్ ఎ లెజెండ్’ చిత్రానికి బాంబే హైకోర్టులో భారీ ఊరట లభించింది. సినిమా విడుదలకు ముందే పైరసీ భూతం నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ నిర్మాతలు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, సినిమాను అనధికారికంగా రికార్డ్ చేయడం, స్ట్రీమింగ్ చేయడం, లేదా ఏ ఇతర డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో హోస్ట్ చేయడాన్ని నిషేధిస్తూ సోమవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ చిత్రం ఈ నెల 5న విడుదల కానుంది. గాడ్ పవర్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. కాపీరైట్ హక్కుల ఉల్లంఘన జరగవచ్చనే బలమైన ఆందోళనతో వారు ‘ఆనంద్ అండ్ నాయక్’ న్యాయ సంస్థ ద్వారా కోర్టును ఆశ్రయించారు. సినిమా స్క్రిప్ట్, పాత్రలు, ఫుటేజ్, పాటలు, రికార్డింగ్‌లతో సహా అన్ని అంశాలపై తమకు పూర్తి హక్కులు ఉన్నాయని, వాటిని కాపాడాలని పిటిషన్‌లో కోరారు. కేవలం ఆహ్వానితుల కోసం ప్రదర్శించిన రెండు ట్రైలర్లను కొందరు రహస్యంగా రికార్డ్ చేసి డిజిటల్ నెట్ వర్క్‌లలో వ్యాప్తి చేశారని నిర్మాతలు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సినిమా మొదటి భాగాన్ని సుమారు రూ. 2,000 కోట్లతో, రెండు భాగాలను కలిపి మొత్తం రూ. 4,000 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నట్లు కోర్టుకు తెలిపారు. దీనిపై జస్టిస్ మాధవ్ జమ్దార్ నేతృత్వంలోని ధర్మాసనం స్పందిస్తూ.. “నిర్మాతలకు నిజమైన, బలమైన ఆందోళనలు ఉన్నాయని ప్రాథమికంగా అర్థమవుతోంది” అని వ్యాఖ్యానించింది. ఈ మేరకు గుర్తు తెలియని వ్యక్తులు, సంస్థలు సినిమాను పైరసీ చేయకుండా ‘డైనమిక్ ఇంజంక్షన్’ ఉత్తర్వులు జారీ చేసింది. అభ్యంతరకర లింకులు లేదా మిర్రర్ సైట్లను తమ దృష్టికి తెచ్చిన వెంటనే వాటిని బ్లాక్ చేయాలని లేదా తొలగించాలని ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు (ఐఎస్‌పీ), సోషల్ మీడియా సంస్థలను ఆదేశించింది.

బాలీవుడ్ నటుడు తుషార్ కపూర్‌కు బెదిరింపు కాల్.. రూ.5 కోట్ల డిమాండ్

బాలీవుడ్ నటుడు తుషార్ కపూర్‌కు రూ.5 కోట్ల కోసం బెదిరింపు కాల్ రావడం కలకలం రేపింది. తాను లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యుడినంటూ ఓ ఆగంతుకుడు ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. అయితే, ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన ముంబై క్రైమ్ బ్రాంచ్, ఇది ఫేక్ కాల్ అయి ఉండవచ్చని అనుమానిస్తోంది. కాలర్ వాయిస్ శాంపిల్స్ మ్యాచ్ కాకపోవడమే ఈ అనుమానాలకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. పోలీసు వర్గాల కథనం ప్రకారం.. తుషార్ కపూర్‌కు ఒక ఫోన్ కాల్ వచ్చింది. తాను లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యుడైన ‘హ్యారీ బాక్సర్’ అని పరిచయం చేసుకున్న కాలర్, రూ.5 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో అప్రమత్తమైన తుషార్ కపూర్ వెంటనే ముంబై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు, తక్షణమే విచారణను యాంటీ ఎక్స్టార్షన్ సెల్, క్రైమ్ బ్రాంచ్‌కు అప్పగించారు. విచారణలో భాగంగా క్రైమ్ బ్రాంచ్ టెక్నికల్ టీమ్, బెదిరింపు కాల్ ఆడియో రికార్డింగ్‌ను క్షుణ్ణంగా పరిశీలించింది. తమ వద్ద ఉన్న హ్యారీ బాక్సర్ అసలు వాయిస్ శాంపిల్స్‌తో దానిని పోల్చి చూసింది. అయితే, రెండు వాయిస్ శాంపిల్స్ మధ్య ఎలాంటి పోలిక లేదని సీనియర్ పోలీస్ వర్గాలు వెల్లడించాయి. ఇతర ఆడియో శాంపిల్స్‌తో పోల్చినా ఫలితం మారకపోవడంతో బిష్ణోయ్ గ్యాంగ్ పేరు చెప్పి నటుడిని భయపెట్టి డబ్బు గుంజడానికి ఎవరో ప్రయత్నించి ఉండవచ్చని పోలీసులు ఒక నిర్ధారణకు వస్తున్నారు. ఇటీవల నటుడు టైగర్ ష్రాఫ్‌ను లక్ష్యంగా చేసుకుని ముంబైలో జరిగిన కాల్పుల ఘటన తర్వాత ఈ బెదిరింపు కాల్ రావడం గమనార్హం. ఆ కాల్పులకు కూడా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో సంబంధం ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే బాలీవుడ్‌లో భయాందోళనలు సృష్టించి, సులభంగా డబ్బు సంపాదించేందుకు కొందరు ఈ గ్యాంగ్ పేరును వాడుకుంటున్నారని పోలీసులు భావిస్తున్నారు. ప్రస్తుతానికి ఈ కేసులో పోలీసులు ఇంకా ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు. ఫోన్ కాల్ చేసిన ఆగంతకుడు ఎవరనేది గుర్తించేందుకు, కాల్ ఎక్కడి నుంచి వచ్చిందో ట్రేస్ చేసేందుకు ముంబై క్రైమ్ బ్రాంచ్ దర్యాప్తును ముమ్మరం చేసింది.



‘ఓం’ మూవీ నుంచి మరో క్రేజీ అప్డేట్ శ్రీలీల క్యారెక్టర్ ఇదే!

ధనుష్, మమ్ముట్టి వంటి స్టార్లు నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం ‘ఓం’ నుంచి మరో ఆసక్తికరమైన అప్డేట్ వచ్చింది. ఈ సినిమాలో నటిస్తున్న శ్రీలీల పాత్రను, ఆమె లుక్‌ను చిత్ర బృందం మంగళవారం అధికారికంగా వెల్లడించింది. ఇందులో శ్రీలీల ‘రోజా’ అనే పాత్రలో కనిపించనున్నట్లు నిర్మాణ సంస్థ వండర్‌బార్ ఫిల్మ్స్ ప్రకటించింది. దీనికి సంబంధించిన ‘సెంజుదరే’ అనే పాటలోని చిన్న వీడియోను పంచుకుంటూ, ఈ పూర్తి పాట బుధవారం విడుదల కానుందని తెలిపింది.ఇటీవల ఈ సినిమాలోని మరో హీరోయిన్ సాయి పల్లవి పాత్రను కూడా మేకర్స్ పరిచయం చేసిన సంగతి తెలిసిందే. ఇందులో సాయి పల్లవి ‘నిత్య రెడ్డి’ అనే ఐపీఎస్ అధికారిణి పాత్రలో నటిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన ఈ అధికారిణి, ఆ తర్వాత సీబీఐకి బదిలీపై వెళ్లి ‘ఆపరేషన్ ఓం’ను నడిపించే కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ పాత్రను తనకు ఇచ్చినందుకు సాయి పల్లవి దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామికి ధన్యవాదాలు తెలిపారు. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో తొలిసారిగా ధనుష్, మమ్ముట్టి కలిసి నటిస్తుండటంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి ‘కార్తికేయన్’ అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తుండగా, ధనుష్ ఎర్రచందనం కూలీగా కనిపించనున్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో సాగే ఈ కథలో భారీ యాక్షన్ సన్నివేశాలు ఉంటాయని టైటిల్ టీజర్ స్పష్టం చేసింది.ఈ చిత్రాన్ని నవంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. వాస్తవానికి అక్టోబర్ 16న విడుదల చేయాలని భావించినా, రజినీకాంత్ ‘జైలర్ 2’ సినిమాకు గౌరవంగా వాయిదా వేశారు. ధనుష్ కెరీర్‌లోనే భారీ బడ్జెట్ చిత్రాల్లో ఒకటిగా నిలుస్తున్న ఈ సినిమాలో ప్రముఖ బాలీవుడ్ నటుడు నసీరుద్దీన్ షా కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. ‘ఓం: చాప్టర్ 1’ అనే టైటిల్ చూస్తుంటే, ఈ సినిమాకు సీక్వెల్ కూడా ఉండే అవకాశం కనిపిస్తోంది. సాయి అభ్యంకర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.



రష్మిక హిందీ యాసపై విమర్శలు

అండగా నిలిచిన బాలీవుడ్ నటి

బాలీవుడ్‌లో పనిచేసే దక్షిణాది నటీనటులు వారి హిందీ యాస (యాక్సెంట్) కారణంగా తరచుగా విమర్శలు, ట్రోలింగ్ ఎదుర్కోవడంపై యువ నటి కషికా కపూర్ స్పందించారు. నటులను వారి నటన ఆధారంగా చూడాలని, భాష లేదా యాస ఎప్పటికీ అడ్డంకి కాకూడదని ఆమె అభిప్రాయపడ్డారు. ఐఏఎన్ఎస్ వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. “హిందీ చిత్రాల్లో పనిచేసే దక్షిణాది నటుల యాసపై విమర్శలు వస్తుంటాయి, దీనిపై మీ అభిప్రాయం ఏమిటి?” అని అడగగా, కషికా బదులిస్తూ.. “ఇలా జరగడం చూస్తూనే ఉన్నాం. కానీ ఒక నటుడిని/నటిని అంతిమంగా నటన ఆధారంగానే గుర్తించాలి. భాష అనేది ఎప్పటికీ అవరోధం కాకూడదు. ఇది తెలుగు చిత్ర పరిశ్రమ, ఇది హిందీ చిత్ర పరిశ్రమ అని మనం విడదీయకూడదు” అని స్పష్టం చేశారు. గతంలో ‘కాఫీ విత్ కరణ్’ షోలో నటి రష్మిక మందన్న కూడా తన కెరీర్‌లో యాస విషయంలో ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నానని వెల్లడించిన సంగతి తెలిసిందే. దక్షిణాదికి చెందిన దానిని కావడం వల్ల తన హిందీ యాస సహజంగానే అలా వస్తుందని, అయినా ఆ విమర్శలకు భయపడి తాను వేర్వేరు భాషల్లో పనిచేయడం ఆపనని ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలో రష్మిక ఉదాహరణను ప్రస్తావిస్తూ కషికా మాట్లాడారు. “ఉదాహరణకు రష్మిక మందన్నను తీసుకోండి. ఆమె ఒక అద్భుతమైన నటి, పెర్ఫార్మర్. ఆమెను యాస లేదా భాష ఆధారంగా జడ్జ్ చేయడం సరైంది కాదు. అది ఆమె గుర్తింపులో ఒక భాగం. ఆమె మూలాలు అక్కడివి. ‘యానిమల్’ లాంటి భారీ చిత్రాల్లో నటించి గొప్ప పనితీరు కనబరిచారు. నటులను వారి యాసను బట్టి కాకుండా, వారి ప్రతిభను చూసి అభినం దించాలి” అని కషికా కపూర్ తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టారు.



PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com